

16వ పేజీలో...

## జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

-మనోహరంగా రామయ్య కళ్యాణం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 25, నవంబర్ 2023 16 పేజీలు




2 లో..

# కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక అవసరం

**బీజేపీ మళ్లీ గెలిస్తే ప్రమాదంలో ప్రజాస్వామ్యం**

**కేసీఆర్, మోడీలు ఒక్కటే...**

**సాంబశివరావు గెలుపు మార్పునకు నాంది కావాలి**

**సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా**

కొత్తగూడెం, నవంబర్ 24 - ప్రభాతవార్త:

కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక అవసరం అని, దేశాన్ని బీజేపీ నుంచి విముక్తి చేసేందుకు ఐక్యంగా పోటీ చేస్తున్నట్లు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. బీజేపీ పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, బీజేపీ ఓటమి ద్వారా దేశ ప్రజలకు స్వేచ్ఛ కల్పించాలని కోరారు. కొత్తగూడెంలో నియోజకవర్గంలో కాంగ్రెస్, మిత్ర పక్షాలు బలపరుసునతన్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ రైల్వే స్టేషన్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి భారీ బహిరంగ సభ నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అధ్యక్షతన జరిగిన సభలో రాజా మాట్లాడుతూ.. కేసీఆర్, మోడీలు ఒక చోటికి చేరుతున్నారని, వారిదనదరూ పాలించే హక్కును కోల్పోయారన్నారు. ఇప్పుడు కేసీఆర్‌ను, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఇంటికి పంపాలన్నారు. పదేళ్ల మోడీ పాలనలో దేశం అభివృద్ధి చెందక పోగా ఇప్పుడు ఇండియా



2 లో..

# బీజేపీకి బీఆర్ఎస్.. మినహాయింపు కాదు

**ప్రజా సమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తున్నాయి**

**దేశ వ్యాప్తంగా నిరుద్యోగం బాగా పెరిగింది**

**షెడ్యూల్ కులాలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో బీఆర్ఎస్ విఫలం**

**ఖమ్మం రోడ్‌షోలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్**



ఖమ్మం, ప్రభాతవార్త

బీజేపీకి బీఆర్ఎస్ మినహాయింపు కాదదని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ పేర్కొన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణకే కాదు దేశానికి అతి ముఖ్యమైనవిగా భావించాలన్నారు. దేశాన్ని విభజించి పాలించే రీతిలో బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. స్వాతంత్ర్య వ్యవస్థను అణచివేస్తుందని తెలిపారు. అందుకే బీజేపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేస్తున్నామని

**లిక్కర్ స్కామ్‌లో కూతురును కాపాడుకోవడం కోసమే**

# బీజేపీతో చేతులు కలిపిన కేసీఆర్

**కేసీఆర్‌కు దమ్ముంటే ఓయూలో ఓట్లు అడగాలి**

**కేసుల కోసం మోడీ కాళ్ల ముందు జగన్ తలవంచారు**

**సీపీఐ జాతీయ నాయకులు నారాయణ**



ఖమ్మం, ప్రభాతవార్త

తన కూతురు కవితను లిక్కర్ స్కామ్ నుంచి కాపాడుకోవడం కోసమే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీతో చేతులు కలిపారని సీపీఐ జాతీయ నేత నారాయణ ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే కవితను అరెస్ట్ చేయలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలూ ఒక్కటేనని తెలిపారు. శుక్రవారం ఖమ్మం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు దమ్ముంటే తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ అయిన ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి ప్రచారం చేయాలని సవాల్ విసిరారు. ఈ ఎన్నికల్లో ఒకే దెబ్బకు మూడు పిట్టలు పడిపోతాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్‌పైనా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. తన కేసుల కోసమే వైఎస్ జగన్ తలవంచారని అన్నారు. కేంద్రం కాళ్లపై పడడం వల్లే పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారని తెలిపారు. మన దేశంలో ఇంతకాలం బెయిల్‌పై ఉన్న ఏకైక వ్యక్తి జగన్ మాత్రమేనని అన్నారు.

## సమాచారం మాకు.. బహుమతి మీకు

**మావోయిస్టుల సమాచారం కోసం గ్రామాల్లో వాల్ పోస్టర్లు**

**అగ్రనేతల సమాచారం ఇస్తే రూ.5లక్షలు నగదు ప్రోత్సాహకం**

**గ్రామాల్లో పోస్టర్లు వేయించిన పోలీసులు**



9వ పేజీలో...



16వ పేజీలో...

## అమాయక ప్రజలపై, ఆదివాసీలపై మావోయిస్టు పార్టీ భౌతిక, మానసిక దాడులు చేయొద్దు

- పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో చిరు వ్యాపారులను లూటీ చేస్తున్న మావోయిస్టులు

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

## ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల



16వ పేజీలో...

# బీజేపీకి బీఆర్ఎస్ మినహాయింపు కాదు

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పారు. తెలంగాణలోనూ ఈ రకంగా ఏకం చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలోనూ ఈ రకంగా ముందుకు వచ్చామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల 9 ఏళ్ల పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు, నిరుద్యోగిత బాగా పెరిగాయని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ త్రీటౌన్‌లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల రోడ్‌షోకు మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మం గాంధీచౌక్‌లో ప్రారంభమైన రోడ్‌షో త్రీటౌన్ వ్యాప్తంగా కొనసాగింది. స్థానిక బోస్ బొమ్మ సెంటర్‌లో ఈ రోడ్‌షోను ఉద్దేశించి త్రిపుర మాజీ సీఎం మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని కోరారు. దేశంలో వ్యవసాయదారులు, కూలీలు, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసిన బీజేపీని ఓడించాలనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా తెలంగాణలోపై ఇదే నినాదంతో ముందుకు వచ్చామన్నారు. 19 స్థానాల్లో పోటీ చేస్తున్న సిపిఎం ఏదో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాదు, తమ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపితే ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తారని తెలిపారు. 50 ఏళ్లలో పెరిగిన నిరుద్యోగం కంటే బీజేపీ పాలనలో ఈ 9 ఏళ్లలో గణనీయంగా పెరిగిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, ప్రజల్లో కొనుగోలు శక్తి బాగా తగ్గిందన్నారు. దేశాన్ని విభజించి పాలించాలనే యోచనతో ఉన్న బీజేపీ కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. షెడ్యూల్ కులాలకు ఇచ్చాన హామీలను నిలుపుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం అణచివేస్తుందని, మీడియాను కూడా స్వేచ్ఛాయుతంగా పని చేసుకోనివ్వడం లేదని ఆరోపించారు. సిపిఎంలాగా ప్రజా అనుకూలంగా పోరాడే పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఉన్నారో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఎం ప్రజలను నమ్మితే ఇతరులు డబ్బులను నమ్ముకున్నారు : పోతినేని

సిపిఎం ప్రజలను నమ్మితే ఇతర పార్టీలు డబ్బులను నమ్ముకున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. రూ.మూడు, రెండు వేల చొప్పున పంపకాలు మొదలయ్యాయని తెలిపారు. అదంతా కష్టజీవుల సంపదే అన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, మార్కెట్ తరలింపు, ఇతర ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర సిపిఎం అభ్యర్థికి మాత్రమే ఉందని గుర్తు చేశారు. పార్టీలు మారే వాళ్లకు ఓట్లు వేయ్యాలా... మారని వాళ్లకు వేయాలా ఆలోచించి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థి యర్రా శ్రీకాంత్ కోరారు. ఈ రోడ్‌షోలో సిపిఎం జిల్లా కార్యదిర్శ నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, కార్పొరేటర్లు యల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపి, సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాస్, ఎస్ నవీన్‌రెడ్డి, తుమ్మా విష్ణు, పి. రమ్య, భూక్యా శ్రీనివాస్, బండారు యాకయ్య, రమేష్, వజినేపల్లి శ్రీనివాస్, యర్రా రమేష్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే ప్రగతి పరుగులు

**-మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి, ప్రజల రుణం తీర్చుకుంటా**
**-అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం**
**-కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు**
**-24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**
**-ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా**



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, టిడిపి పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముందుగా సారపాక ఐటీసీ గేట్, నాగినేని ప్రోలు రెడ్డి పాలెం, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర, జింకలగూడెం, టేకుల చెరువు, సోంపల్లి, బుడ్డగూడెం, పినపాక పట్టి నగర్, అంజనాపురం, ఉప్పాసాక, లక్ష్మీపురం, గ్రామాలలో పర్యటించి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదేవిధంగా పలు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో పెద్ద ఎత్తున ఆయనకి ప్రజలు పూలమాలలతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ముస్లిం మైనార్టీలు ఇమామే-జామీన్ కట్టడం జరిగింది. భారీ బైక్ ర్యాలీతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజల దశ దిశను మారుతుందన్నారు. ప్రతి మహిళలకు నెలకు రూ.3వేల జీవన భృతి, రూ.400లకే వంటగ్యాస్ రూ.15లక్షల వరకు ఆరోగ్యశ పెంపు వంటి పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా నన్ను మీ బిడ్డగా ప్రజలు ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి ఎజెండగా సేవలందిస్తానని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేయడంతో పాటు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తుంది అన్నారు. ఆసరా పెన్షనుకు తోడు ఆడబిడ్డల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లో రూ.1,00,116ల చొప్పున అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ పాలనపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలలో గుణపాఠం చెప్పాలన్నారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుంది అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడడం విరుద్ధం ఉన్నది అన్నారు.

పినపాక నియోజకవర్గంలోని ప్రజలే తన బలం బలగమని ఆయన అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తూ ప్రజలలో తిరిగే కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వాళ్లు ఇక్కడ ఇస్తున్న హామీలు వారి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే ఆ హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వారికి తెలుసునని, కేవలం అధికారం దాహం కోసం మాత్రమే వారు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమనీయం,రమణీయం తులసీ దామోదర కల్యాణం

కట్టంగూర్, నవంబర్ 24,ప్రభాతవార్త

కార్తీక శుద్ధ ద్వాదశి (చిలుకు ద్వాదశి) పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోనే ఏకైక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో శ్రీతులసీ దామోదరస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య నేత్రపర్వంగా నిర్వహించారు. తులసివృక్షం, ఉసిరి వృక్షాలను తులసి మాత, దామోదరస్వామి వారిగా అలంకరించి అమ్మవారిని స్వామివారికి కళ్యాణ తంతును జరిపించారు.ఆలయపూజారి శ్రీరామడుగు శ్రీనివాస్ శర్మ శశిరేఖా దంపతులు కళ్యాణ తంతును జరిపించారు. వేదమంత్రాలతో అమ్మవారిని స్వామి వారిని పెళ్లి కుమార్తె, కుమారులుగా ముస్తాబు చేసి అభిజిత్ లగ్నం ముహూర్తంలో వివాహం జరిపించారు. 'శ్రీతులసీ దామోదర స్వామికి జై...శ్రీలక్ష్మీ నారాయణ స్వామికి జై జై' అంటూ భక్త జనులు నామ స్మరణలతో మారు మోగించారు. అనంతరం అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. అనంతరం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అయ్యగారికి దీపదానాలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో బండారు నాగమ్మ, ఇల్లందుల మనెమ్మ,శ్రీరామ సంధ్య, కడవేరు పూలమ్మ, కృష్ణవేణి, మీలా పావని, పిల్లలమర్రి భవాని, గుండు రూప, పబ్బతి రాజ్యలక్ష్మి, కాపుగంటి రాజ్యం, ఇల్లందుల రాజ్యం, ఒరుగంటి భారతమ్మ, సూరిశెట్టి స్రవంతి, దోరేపల్లి పద్మ, పోగుల పూలమ్మ, చెరుకు శంకరమ్మ, గుండు వెంకన్న, శ్రీరామ వీరేష్, ఒరుగంటి హరిబాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక అవసరం

(మొదటి పేజీ తరువాయి..)

పదమే ప్రమాదంలో పడిందన్నారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యం, కార్మిక వర్గం, రైతులు, నిరుద్యోగులు పరిస్థితి అధ్వాన్నంగా ఉందని రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఛత్తీస్‌గఢ్ మంత్రి లక్మా, సీపీఐ నాయకులు నారాయణ, అజీజ్‌పాషా, రామకృష్ణ, భాగం హేమంతరావు, కాంగ్రెస్ నుంచి నాగా సీతారాములు, తూము చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

:జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ





శాసనసభ సాధారణ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి నోడల్ అధికారుల వారీగా ఎన్నికల ఏర్పాట్లు సమీక్షించారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల పోలింగ్ రోజున కంట్రోల్ రూం ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్, కమ్యునికేషన్ ప్లాన్,మీడియా మానిటరింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ ముందు రోజు నవంబర్ 29న,పోలింగ్‌రోజు నవంబర్ 30 న రాత్రి తీసుకు వెళ్ళటానికి అర్.టి.సి.నియోజకవర్గ వారీగా ఈ నెల 26 లోగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి టిఫిన్,భోజన ఏర్పాట్లుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు విద్యుత్, టాయి లేట్‌లు,ప్యాన్ లు, పూర్తి, రిపేరులు ఉంటే చేయాలని పంచాయతీ రాజ్ ఎస్.ఈ. ని ఆదేశించారు. నియోజకవర్గ వారీగా ఒక్కొక్క నియోజక వర్గంలో మోడల్ పోలింగ్‌స్టేషన్ లు 5,,మహిళలు నిర్వహించే పోలింగ్ స్టేషన్ లు5,నియోజక వర్గంలో ఒకటి చొప్పున యూత్,పి.డబ్లు.డి నిర్వహించే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో జడ్.పి.సి.ఈ.ఓ, అర్బన్ ఏరియా లో మెప్మా పి.డి.,యూత్ నిర్వహించే పోలింగ్ స్టేషన్‌లు మార్కెటింగ్ ఏ.డి.,నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ లు, పిడబ్ల్యు. డి.నిర్వహించే పోలింగ్ కేంద్రాలు మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి.,లు చర్యలు తీసుకోవాలని అన్నారు.హోం ఓటింగ్ ఆయా నియోజకవర్గాల్లో వేయని వారికి నిర్దేశిత తేదీలలో పూర్తి చేయాలని ఆదేశించారు.విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది ఇతర జిల్లాలలో ఓటు ఉన్న వారు 26,27 తేదీల్లో నల్గొండ కె.పి.కె.కళాశాలలో జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన బాక్స్‌లలో పోస్టల్ బ్యాలెట్ వేయటానికి ఏర్పాటు చేయాలని పోస్టల్ నోడల్ అధికారిని ఆదేశించారు.శనివారం నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఓ.పి.ఓ శిక్షణా లో ఓ.పి.ఓలు,పోలీస్ సిబ్బంది ఓటు వేయనున్నట్లు తెలిపారు.పిర్యాదులు మానిటరింగ్ కేంద్రం ద్వారా 28,29 తేదీల్లో పిర్యాదులు పరిశీలించాలని నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ రోజు ఓటర్ టర్న్ ఔట్ నిర్ణీత ప్రోఫార్మ లో సేకరించాలని సిపిఓను ఆదేశించారు. ఎఫ్ఎస్‌టి.,ఎస్.ఎస్.టి టీమ్ లు చురుగ్గా పని చేయాలని అన్నారు.కౌంటింగ్ సెంటర్‌లో అగ్ని మాపక శాఖ ఫైర్ ఎక్స్టింగిషర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి గెలుపుకై ప్రచారం

నాంపల్లి,24నవంబర్,(ప్రభాతవార్త):

మునుగోడు బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్ గౌడ్ కోరారు. నాంపల్లి మండల కేంద్రంలో బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మునుగోడు నియోజకవర్గం తాగు,సాగునీరు. ఉద్యోగ, విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాలకు నోచుకోలేదని, బిజెపి,కాంగ్రెస్ పార్టీలు మును గోడుకు చేసిందేమి లేదని , కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం ఏవిదంగా అభివృద్ధి చెందుతుందో ,అదేవిదంగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా రాష్ట్రంలో ఒక్క బిసినికూడా ఇప్పటివరకు



ముఖ్యమంత్రిని చేయలేదని,రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలని, బిసిని ముఖ్యమంత్రిని చేస్తానన్న బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్నాటి సాంభశివ, కామిశెట్టి శ్రీనివాస్, నాంపల్లి శివ, తారక్, కాశయ్య, మధు, బాస్కర్,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించాలి

.... పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ,24నవంబర్,(ప్రభాతవార్త):

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలను జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి , జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవర కొండలో ఏఐటియుసి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ పోరాడి సాధించుకున్న చట్టాలను నీరు గారుస్తున్నారని ఆరోపించారు. కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని,కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన హామీని అమలు చేయలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నా కాంట్రాక్టు వ్యవస్థ కొనసాగుతుందన్నారు. కార్మిక వ్యతిరేక



విధానాలను అవలంభిస్తున్న బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట్రాములు, మండల కార్యదర్శి ఆలమొని మల్లయ్య, జిల్లా కమిటి సభ్యులు నీలా వెంకటయ్య శ్రీను, జాకీర్, కమలాకర్, అంజి , సాయిలు, వెంకటనారాయణ, శరత్ , పాల్గొన్నారు.

## గోవుకు ఘన విజయం అందిద్దాం

...యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్

చండూరు,24నవంబర్,(ప్రభాతవార్త):

సకల దేవతా స్వరూపమైన గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఏకైక డిమాండ్‌తో ఎన్నికల సమరంలోకి దిగుతున్న గోమాతకు అండగా నిలుద్దాం, గోవుకు ఘనవిజయాన్ని అందిద్దామని మునుగోడు నియోజకవర్గ యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్ అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా చండూరుకు వచ్చిన ఆయన గోమాతను పూజించాలని,గోవులకు అండగా ఉండాలన్నారు. రోడ్డురోలర్ గుర్తుకు ఓటు వేసి తనను



గెలిపించాలని కోరారు. సీరియల్ నెంబర్10పై ఓటు వేయాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : అడిషినల్ కలెక్టర్





హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 24ః ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం హాలియాలోని నిర్మల హైస్కూల్‌లో నాగార్జున సాగర్ నియోజకవర్గ స్వీప్ ఓటర్ల అవగాహన సదస్సు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమానికి సుమారు 500 మంది మహిళలు హాజరయ్యారు. అనంతరం నిర్మల హైస్కూల్ నుంచి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటును వినియోగించుకోవాలని ప్రధాన సెంటర్‌లో ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, డీఆర్‌డీఏ పీడీ కాలాదిని, హాలియా, సాగర్ మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవోలు, హాలియా మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, వసంతకుమార్, మున్సిపాల్ సిబ్బంది, ఆర్‌పీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ ముఖ్యమైనవి: ఎస్పీ

సూర్యాపేటక్రైం, నవంబర్ 24, ప్రభాతవార్త :

ఎన్నికల విధుల పర్యవేక్షణలో బాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఫ్లయింగ్ స్క్వా టీమ్స్, స్టాటికల్ సర్వే లైన్స్ టీమ్స్ సిబ్బందికి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఎస్పీ రాహుల్‌హెగ్డే సూచన లు చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీమ్స్ విధులు చాలా ముఖ్యమైనవని, శాంతి భద్రతల సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ అక్రమ రవాణాను నిరోదించడంలో ప్రలోబాలు నివారణలో ప్రధానంగా పని చేస్తున్నారు అని తెలిపారు. ఎన్నికల సమయం సమీస్తు న్నందున సిబ్బంది చాలా సమర్ధవంతంగా పనిచేయాలని తెలిపారు.



ఎన్నికల ముందు రోజు నుండి ప్రజల నుండి పిర్యాదులు పెరుగుతాయని, ఫోన్ కాల్స్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా చాలా సమాచారం అందే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి పిర్యాదు, సమాచారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమయాన్ని వృదా చేయకుండా వేగంగా పని చేయాలని కోరారు. వీడియో కాన్ఫిరెన్స్ నందు అన్ని నియోజకవర్గాల పరిధిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటికల్ సర్వే లైన్స్ టీమ్స్ సిబ్బందికి పోలీస్ నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉసిరికాయలపల్లి సర్పంచ్‌కు పితృవియోగం





కారేపల్లి, నవంబర్ 24, (ప్రభాతవార్త) :

కారేపల్లి మండలం ఉసిరికాయపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ తండ్రి బానోత్ దేవ్లా (85) శుక్రవారం మృతి చెందారు. కొంత కాలంగా వృద్ధాప్య సమస్యలు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంటి వద్దనే మృతి చెందాడు. దేవ్లాకు భార్య బిక్కెమ్మ, ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సీపీఎం సీనియర్ నాయకులైన దేవ్లా మాజీ సింగరేణి కాలరీస్ కార్మికుడు. సింగరేణి కాలరీస్ కార్మికుడిగా కార్మికుల సమస్యలపై సీఐటీయు చేసిన అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉసిరికాయపల్లి ప్రాంతంలో సీపీఎం చేపట్టిన భూ పోరాటం, కూలీలు, తునికాకు, జీతాగాళ్ల పోరాటంలో పాల్గొని పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. తుది వరకు సీపీఎం సభ్యుడిగా కొనసాగినా దేవ్లా ఆయన కుటుంబాన్ని కూడా అదే మార్గంలో నడిచేలా చేశారు. మూడో కుమారుడు బానోత్ బన్సీలాల్ ఉసిరికాయలపల్లి సీపీఎం సర్పంచ్‌లో కొనసాగుతున్నారు. బానోత్ దేవ్లా మృతి విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఉసిరికాయలపల్లిలోని దేవ్లా మృతదేహంను సందర్శించి పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. దేవ్లా కుటుంబం పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. నివాళ్లు అర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర నాయకులు మూడు శోభన్, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు మెరుగు రమణ, వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, దాసరి సైదులు, వెంకన్న, గోపి, రాందాస్ శంకర్, ఎంపీటీసీ మూడ్ జ్యోతిమోహన్ తదితరులు ఉన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త):

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నాలుగు మోటార్ బైకులు చోరీ చేసి వాటి మీద 12 కేజీల గంజాయిని తరలిస్తుండగా భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. వివరాలలోకి వెళ్లగా శుక్రవారం కూనవరం రోడ్డు వద్ద, ఫారెస్టు చెక్ పోస్టు వద్ద ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో పట్టణ సీ.ఐ నాగరెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించడంగా ముగ్గురు వ్యక్తులు రెండు బైకులలో వస్తున్నారని, వారిని ఆపి విచారించగా పొంతన లేని సమాధానం చెప్పడంతో బైకులను, వ్యక్తులను పరిశీలించగా భారీగా గంజాయి బయటపడిందని సీఐ తెలిపారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు నడుపుతున్న బైకులను కూడా హైదరాబాద్ పరిసరాల్లో చోరీ చేసినవిగా నిర్ధారించడం జరిగిందని అన్నారు. కాగా ముగ్గురుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని, వారి వద్ద నుండి రెండు బైక్‌లు, రెండు సెల్ ఫోన్లు, రూ.3,70,000 విలువ గల గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.

### రోడ్‌షోలతో మిన్నంటిన ప్రచారం

(ప్రభాతవార్త), సూర్యాపేట

ఎన్నికల ప్రచార గడువు సమీపిస్తుండడంతో వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. పోటా పోటీగా ఎన్నికల ప్రచారాలు కొనసాగుతు న్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థులు ఆశీర్వాద సభలు, రోడ్‌షోలు నిర్వహిస్తూ ప్రచారం వేగవంతం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించిన సంగతి తెలిసిందే. మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్, కోదాడ, సూర్యాపేట తదితర నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.




## భద్రాచలంలో కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత ప్రచారం



**భద్రాచలం అర్బన్,ప్రభాతవార్త:**

భద్రాచలంలోని సుభాష్ నగర్ కాలనీ 150వ బూత్‌లో బొంతు రమణ, రమ్యశ్రీ, హైమావతి, సరితలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అదే క్రమంలో 165వ బూత్ వెంకటేశ్వర కాలనీలో రాసమల్ల రాము, రాజీవనగర్ కాలనీ 151వ బూత్‌లో అన్నెం వెంకటేశ్వర రెడ్డి, ఎం.రామకృష్ణలు, లాంబాడీ కాలనీలో సూదుల వీరాస్వామి, సమితలు, సీతారం నగర్ కాలనీలో సమితలు ప్రచారంలో పాల్గొన్నారు. వీరంతా శుక్రవారం ఉదయం నుండి పట్టణ వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ పొదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, ఆరు గ్యారంటీల కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించారు.

## అంగరంగ వైభవంగా క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

అహోబిల మఠం వేదికగా శుక్రవారం క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అహోబిలమఠం ప్రధాన అర్చకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. సాగర మథనం



నుండి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ఆవిర్భావం చెందిన రోజే ఈ క్షీరాబ్ధి ద్వాదశి అని అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలనే సంకల్పంతో ప్రతి యేటా కార్తీక మాసంలో తొమ్మిది రోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా గత తొమ్మిది రోజులుగా అమ్మవారికి కుంకుమ పూజలు, శ్రీ మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. శుక్రవారం ద్వాదశిని పురస్కరించుకొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలను నిర్వహించి శ్రీ సుదర్శన సహిత లక్ష్మీ అమ్మవారి యాగాన్ని నిర్వహించి సుమారు 200 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాస శర్మ, శ్రీధర్ శర్మ, అర్చకులు పవన్, నవీన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష దీపోత్సవం...

### - సామూహిక తులసీ ఆరాధన, సామూహిక క్షీరాబ్ధి ద్వాదశి వ్రతం

**పాల్వంచ, నవంబర్ 24 - ప్రభాతవార్త:**

పవిత్ర కారీనతక మాసం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని భజనమందిరం వద్ద లక్ష దీపోత్సవం, సామూహిక తులసీ ఆరాధన, సామూహిక క్షీరాబ్ధి ద్వాదశి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు ఈ పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ



వ్రతంలో కూర్చోవడం వల్ల భక్తులందరూ కార్తీక మాసం మొత్తం పూజ చేసినంత ఫలితం ఉండటం వల్ల సుమారుగా 1500 మహిళలు ఈ వ్రతంలో కూర్చొని కార్తీకమాస వ్రతం నోచుకున్నారు. ఈ వ్రతానికి వచ్చిన భక్తులందరికీ ఒక తులసీ మొక్క, ఒక ఉసిరి మొక్క, వ్రతం పూజలో కూర్చొని కావాల్సిన సామాన్లు భక్తులకు కమిటీ వారు ఉచితంగా అందించారు. ఆలయ ఈవో రజనీకుమారి, మాజీ ధర్మకర్త చలువాది ప్రకాష్, కార్యక్రమ నిర్వాహకులు ముత్తినేని శ్రీనివాస్, నూడిల్ శ్రీనివాస్, కొప్పరపు రాము, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు, చారీ తదితరులు పాల్గొన్నారు.



## రామచందర్ యాదవ్‌కి ఘన సన్మానం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్‌కి చెందిన భారత చైతన్య యోజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడేపూడి రామచందర్ యాదవ్‌కు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ యాదవ్ సంఘాల తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేగల రాజు యాదవ్, బాసిబోయిన గంగరాజు యాదవ్, గల్లా మోహన్ రావు యాదవ్, దేగల ధర్మయ్య యాదవ్, కందుల రాము యాదవ్, శ్రీను యాదవ్, ఇంకా మహేష్ యాదవ్, చేతుల శ్రీనివాస్ యాదవ్, బోరం శ్రీను యాదవ్, గొల్ల శ్రీను, బసిబోయిన కృష్ణ, రవి, ఆర్కే



యాదవ్, నాని యాదవ్, గొల్ల రమేష్, తోర్లపాటి పండు, పీనబోయిన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్‌జంక్షన్‌లో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హనుమాన్ జంక్షన్‌లో వైభవోపేతంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం శుక్రవారం అక్కడకు చేరుకుని భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి రామభక్తులు, మహిళలు కోలాటాల నడుమ ఘనస్వాగతం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తజనం శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

## మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**భద్రాచలం అర్బన్, ప్రభాత వార్త :**

భద్రాచలం పట్టణంలోని శ్రీ సురక్షా ఆసుపత్రిలో పినపాక మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన వై.రంజిత్ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ రక్తకణాల సంఖ్య 27వేలకు పడిపోయి పరిస్థితి విషమంగా మారడంతో ఆసుపత్రి వైద్యులు రక్తం ఎక్కించాలని కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులకు మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా ట్రస్ట్ సభ్యుడు ఆఫ్రిద్ ఏ పాజిటివ్ రక్తాన్ని స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా రక్తదాత ఆఫ్రీద్‌కు ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, వైద్యులు అభినందించారు. వ్యాధిగ్రస్తుని కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



**మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమాభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామచంద్రగూడెం, సీతారాంపురం, షాబూనగర్ తదితర ప్రాంతాల్లోని మసీద్ ప్రాంగణాల్లో ముస్లిం మైనార్టీలను సిట్టింగ్ ఎమ్మెల్యే భాస్కర్‌రావు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలతో ముచ్చటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అన్ని మతాల ప్రజలు సామరస్యంతో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మైనార్టీల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను నెలకొల్పి విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. షాదీముబారక్ పథకం ద్వారా ఆడబిడ్డలకు సాయం అందిస్తున్నామన్నారు. మైనార్టీ బంధు పథకం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. మైనార్టీలకు విదేశీ విద్య కోసం చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనార్టీలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, ఎన్‌డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, నల్లమోతు చైతన్య, సీనియర్ నాయకులు ఖాజామెహినోద్దీన్, మదార్‌బాబా, జొన్నలగడ్డ రంగారెడ్డి, జడ్‌పి కో-ఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, కరీం, మగ్ధూంపాషా, చీదెళ్ల శ్రీనివాస్, మతపెద్దలు పాష, అహ్మద్‌చావుస్, ముఫ్తీఇమ్రాన్, ముఫ్తి అక్రమ్, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణాన్ని తీసుకోవడం కోసమే ఫ్లాగ్‌మార్చ్

-ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

**మోత్కూర్ ప్రభాతవార్త :** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజాపురం గ్రామంలో మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామంలో ప్రశాంతం వాతావరణాన్ని తీసుకోవడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు.




# ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌కే ఓటు వేయాలి



**తుంగతుర్తి, నవంబర్ 24 ప్రభాతవార్త:** ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌కే ఓటు వేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. వెలుగుపల్లి, కేశవపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ మరొక మారు కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపిస్తే రైతుబంధు ఎకరానికి రూ.16వేలు, ఆసరా పెన్షన్లను 5వేలకు పెంచడం జరుగుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కరువు కాటకాలతో బీడు భూములతో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతంలో 95000 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ పరిపాలనలో నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకుందని మరింత అభివృద్ధి జరగాలంటే మరోమారు కారు గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను మరో మారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దొంగర శ్రీనివాస్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, మామిడి వెంకన్న, ఎంపిటిసి కవిత, గౌడ్‌చర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు వెలుగులు కావాలా.. కాంగ్రెస్ చీకట్లు కావాలా..

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** కరెంటు వెలుగులు కావాలా కాంగ్రెస్ చీకట్లు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని కోదాడ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. పొరపాటున ఆ పార్టీకి ఓటు వేస్తే అంధకారం అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజు అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆసరా పెన్షన్లను పెంచుతున్నారని, దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్లు, రైతుబంధు కింద ఇచ్చే నిధులు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారని చెప్పారు. అదేవిధంగా రూ.400లకే గ్యాస్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పేద కుటుంబాల పిల్లలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ అమలు చేశామన్నారు. కంటి వెలుగు ద్వారా వెలుతురు నిచ్చారని చెప్పారు. మన సమస్యలు మనమైతేనే పరిష్కరించుకోగలుగుతాం, మన కారు గుర్తుకు ఓటేసి మన కేసీఆర్‌ని గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఒక్కసారి అవకాశం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఆపద మొక్కులు మొక్కుతోంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పది అవకాశాలు ఇచ్చారు. కానీ వారు పదవులను అనుభవించారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పట్టా అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ హనుమంతు



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి వెన్నెల కాలేజీలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీనితో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు చేయవలసిన విధులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణపై సరైన అవగాహన ఉండాలని, పోలింగ్ నిర్వహణ ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ ఆఫీసర్లదని, నిబంధనల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ విధులు నిర్వహణ ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ ఆఫీసర్లదని, నిబంధనల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ విధులు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో చెక్ లిస్ట్ ప్రకారం కవర్స్, ఫామ్స్, మెటీరియల్, ఈవిఎం యంత్రాల సీల్ ట్యాగ్స్, వివిప్యాట్‌లో పేపర్ లోడ్, అడ్రస్ ట్యాగ్స్ మొదలైనవి సరిచూసుకోవాలని, పోలింగ్ టీముతో కలిసి సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తరువాత పరిసరాల పట్ల అవగాహన పరచుకోవాలని తెలిపారు. ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పోలింగ్ నిబంధనలను తెలియపరచాలని, ఉదయం పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగుకు హాజరయ్యేలా పోలింగ్ ఏజెంట్లకు తెలియపరచాలని తెలిపారు. పోలింగ్ అధికారులకు విధులు అలాట్ చేయాలని, మెటీరియల్‌ను పోలింగ్ కేంద్రంలో సిద్ధపరచుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం క్లియర్ చేసి ఈవిఎం యంత్రాలకు సీల్ వేసి పోలింగుకు సిద్ధం కావాలని, పోలింగ్ అధికారుల సమన్వయ భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఒక అభ్యర్థికి ఒక ఏజెంటును మాత్రమే అనుమతించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ననుసరించి పోలింగ్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు, ప్రచార సామాగ్రి వినియోగించకుండా చూసు కోవాలని, సంబంధిత ఫారాలు పూర్తి చేయాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీలో పోలింగ్ సరళిని నమోదు చేయాలని, ప్రతి రెండు గంటలకొకసారి పోలింగ్ శాతాన్ని సెక్టార్ ఆఫీసర్లకు తెలియచేయాలని, ఓటింగ్ పూర్తి అయిన తరు వాత ఏజెంట్ల సమక్షంలో సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల మెటీరి యల్‌ను రిసెప్షన్ సెంటర్‌లో తిరిగి చెక్ లిస్ట్ ప్రకారం అప్పగించాలని తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనర సింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడు మ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామా చార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## గుడిని పేల్చివేస్తామన్న జీహాదీలను కఠినంగా శిక్షించాలి



**చుంచుపల్లి, నవంబర్ 24 – ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న బాబూక్యాంప్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని పేల్చివేస్తామని, ఆలయ కమిటీ సభ్యులను, పూజారిని చంపుతామని పోస్టు ద్వారా లెటర్ పంపించిన జీహాద్ అనే తీవ్రవాద సంస్థ సభ్యులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని, మరోసారి ఇలాంటి పని చేయాలనే ఆలోచన మరొకరికి రాకుండా ఉండే విధంగా సమగ్ర విచారణ చేసి కఠినంగా శిక్షించాలని వీహెచ్‌పీ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు శుక్రవారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. ఇది ఆకతాయిల పని కాదని, ఇలా బెదిరించడం ఇది మూడవ సారి అని, కనుక దీని వెనుక ఉన్న కుట్ర కోణాన్ని బయటపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిలుకూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు దారా రమేష్, జిల్లా కార్యదర్శి గంగధారి సీత, శర్మ, రామడుగు రామకృష్ణ, ఆగుళ్ల యాకయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రారంభమైన జిల్లాస్థాయి అంతర క్రీడా పోటీలు





**చుంచుపల్లి, నవంబర్ 24 – ప్రభాతవార్త:**
మండలంలోని రుద్రంపూర్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జిల్లా అంతరస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2023-24ను శుక్రవారం సింగరేణి ఏరియా జీఎం శాలెంరాజు స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను ప్రారంభించారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముణి నాయక్ మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాల నుంచి 9 పాలిటెక్నిక్ కళాశాలలో ఈ గేమ్‌నసలో పాల్గొంటున్నాయని అన్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సంబంధించిన ఈవెంట్లకు అథ్లెటిక్స్ కబాడీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. మొదటి స్థానం, రెండవ స్థానం పొందిన అభ్యర్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ పోటీల్లో వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు లెక్చరర్లు పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### గెలిచేది వనమానే

### పార్లమెంట్‌లో సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకున్నా

### వనమా ఎన్నికల ప్రచారంలో ఎంపీ నామా నాగేశ్వరరావు

**కొత్తగూడెం, నవంబర్ 24 – ప్రభాతవార్త:**
వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, గెలిచేది వనమా వెంకటేశ్వరరావు అని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాత్రి బాబూక్యాంప్ 14,15 వార్డులు, సుజాతనగర్ తదితర ప్రాంతాల్లో వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిసూనత ఆయన ప్రచారం చేశారు. పార్లమెంట్ సాక్షిగా సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకున్నానని, కేంద్ర ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే నంబర్‌వన్ అభివృద్ధి జరిగిందని అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ఇంతకాలం పరిపాలించిన కాంగ్రెస్ తెలంగాణకు చేసిందేమీ లేదని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా వెనక్కి నెట్టారని అన్నారు. కేసీఆర్ వచ్చిన ఈ పదేళ్లలో అన్ని రంగాలు అభివృద్ధి సాధించాయని, వనమా వెంకటేశ్వరరావును మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోనేరు చిన్ని, గుగులోత్ కృష్ణ, చిత్తారు సింహాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## 108 వాహనంలో గర్భిణికి పురుడుపోసిన సిబ్బంది



**ములకలపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :**
ములకలపల్లి మండలం చింతలపాడు గ్రామానికి చెందిన సోడె లక్ష్మికి నెలలు నిండగా ప్రసవం నిమిత్తం 108 వాహనంలో ఆసుపత్రికి వెళుతుండగా నొప్పులు రావడంతో 108 సిబ్బంది పురుడుపోషిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి సోడె లక్ష్మిని గురువారం అర్ధరాత్రి ప్రసవనొప్పులు అధికంగా ఉండటంతో కుటుంబసభ్యులు 108కి సమాచారం అందించగా లక్ష్మిని వాహనంలో పికప్ చేసుకున్నారు. ఆమెకు నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ దుర్గాభవానీ గమనించి వెంటనే వాహనంలోనే లక్ష్మికి పురుడుపోయడంతో ఆడశిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బూర్గంపహాడ్ మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ చేసినట్లు ఈఎంటీ దుర్గాభవానీ, పైలెట్ తిరుపతి తెలిపారు. మహిళకు నొప్పులు వచ్చిన సమయంలో 108 సిబ్బంది విధులతో పాటు ఇలా పురుడుపోయడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి ఈతపోటీల్లో సత్తాచాటిన సాయి శ్రీవాత్సవ్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 24 – ప్రభాతవార్త:**
రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెం విద్యార్థులు సత్తా చాటారు. పతకాలు సాధించారు. శుక్రవారం హైదరబాద్ బాచుపల్లిలో రాష్ట్రస్థాయి ఈత పోటీలు నిర్వహించగా నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కొట్టే సాయి శ్రీవాత్సవ్ అండర్17 బాలుర విభాగంలో బ్రెత్ స్ట్రోక్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడు. అదే విధంగా రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థి ఛత్రపతి అండర్14 ఫ్రీ స్టైయిల్‌లో పతకం సాధించాడు. వీరికి నిర్వాహకులు మెడల్స్ అందించారు. నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న సాయి శ్రీవాత్సవ్ అత్యంత ప్రతిభ కనపర్చి పతకం సాధించడంతో పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవీ శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనపర్చి పతకం సాధించడంతో పాటు తమ పాఠశాలకు కూడా మంచి పేరు తెచ్చిపెట్టాడని ప్రత్యేకంగా వారు అభినందనలు తెలుపుతూ హర్షం ప్రకటించారు. తోటి విద్యార్థులు సాయిశ్రీ వాత్సవ్‌ను స్ఫూర్తిగా తీసుకొని తమకు నచ్చిన క్రీడాంశాల్లో ప్రావీణ్యం పొందాలని సూచించారు. సీఈఆర్ క్లబ్‌స్విమ్మింగ్ పూల్ కోచ్‌లు సామ్యూల్, రాంబాబు, సంధ్య, హనుమంతరాజు, సామంత్‌లు అభినందనలు తెలిపారు.




# బిఆర్ఎస్‌ది ఎక్స్‌పైర్‌డేట్ అయిపోయింది

### ప్రజలను కలవని కెసిఆర్‌ను ఇంటికి పంపాలి

### బిఆర్ఎస్ బిజెపి ఒక్కటే

### పిర్యాంక గాంధీ

**ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్**
రాష్ట్రంలో బిఆర్ఎస్‌ది ముగిసిన అధ్యాయ నమని ప్రజలుకోపంతో ఉన్నారని ఈసారి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టటానికి డిసైడ్ అయి యఉన్నారని ఈనెల 30వతేదీకోసం



ఎదురు చూస్తున్నారని, పెద్దపెద్ద ఫాంహౌజ్‌లో రాజులలాగ ఉంటూ ప్రజలను కలవని కెసిఆర్‌ను ప్రజలు ఇంటికిపంపడాని సిద్దంగా ఉన్నారని ఎఐసిసి ప్రదాన కార్యదర్శి ప్రియంకగాందీ అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభ తొర్రూర్‌లో జరిగింది. ఈఎన్నికల సభలో అమె మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్లపాలనలో ప్రజలను మోసం చేశాడని దళితులకు 3ఎకరాలు అని డబుల్‌బెడ్ రూంలు నిరుద్యో గులకు ఉద్యోగభృతి ఉద్యోగ అవకా శాలు కల్పి స్తానని చెప్పి నిలువునా ముం చాడని యువ తకు ఉపాది కల్పించలేదని అన్నారు. పాల కుర్తిలో దయాకర్‌రావును ఓడించి పేదలకు నిరంతరం సేవలం దిస్తున్న ఝాన్సీ యశస్వీ నీరెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన



సోనియమ్మను ప్రజలు గుర్తుంచు కోవాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగులు 40లక్షలమంది ఉన్నా రని వారికి ఉద్యోగాలు రాలేదు కాని కెసిఆర్ కుటుంబానికి మాత్రం ఉద్యో గాలు వచ్చాయని తెలంగా ణ తెచ్చు కుంది అకు టంబ కోసమేనా అనేది ప్రజలు అలో చించాలని అందుకే ముందుగా వారి ఉద్యోగాలను ఊడగొడితే నిరుద్యో గులకు ఉద్యోగాలు వస్తా యని కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చినవెంటనే ఉద్యోగాలు భర్తిచే స్తామని అందుకే ముందు గానే జాబ్ క్యాలెండర్ ప్రటించా మని తెలిపారు. రాష్ట్రం ఎర్పడి నాటికి మిగులు బడ్జెట్‌ఉందని కాని కెసిఆర్ రాష్ట్రంను అప్పుల కుప్పగా చేశాడని కాళేశ్వరం కెసిఆర్ కుటుం బానికి ఎటియంగా మారిందని అవినీతి కుంభ కోణాలలో నిండా మునిగి ఉన్న కెసి ఆర్‌ను ఇంటికి పంపడమే తప్ప పమరో దారి లేదని, ప్రజలను ఎన్నోసార్లు మోసం చెయ్యలేరని కెసిఆర్ దగాకోరు మాటలను ప్రజలు గమ నించారని అందుకే ఈసారి మార్పుకావాలని కాంగ్రెస్ రావాలని కోరు కుంటున్నారని ఎక్కడికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్‌కు బ్రమ్మరథం పడు తున్నారని అన్నారు. అందుకే ప్రజ లలారా అప్ర మత్తంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ అరుగ్యారంటీలను ప్రియాంక ఈసభలో చెప్పారు. 500 వందలకే గ్యాస్ ప్రతి మహి ళకు నెలకు 2500లు ఉచితబస్సు ప్రయా ణం రెండులక్షల రుణ మాఫీ, రైతులకు, కౌలురైతులకు ఎక రానికి 15వేలు భూమిలేని పేదలకు 12వేలు వైద్యం కోసం 10లక్షలు నిరుద్యో గులకు ఉద్యోగాలు వృద్దులకు నెలకు 4వేలు, ఎన్నికల మ్యానిపె స్టోలో ఇచ్చినఅరు గ్యారంటీలను అమలు చేస్తామని రైతాంగానికి24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తామని తెలిపారు. ఈ సభలో పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి ,సిరిసిల్ల రాజయ్య, తీన్‌మ్మార్ మల్లన్న, బలరాం నాయక్, కాకిరాల హరిప్రసాద్, టిపిసిసి ప్రదాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, సిపిఐ నాయకులు విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఆగం కావద్దు

**పైసలు పెట్టి టికెట్ కొన్న నాయకుడు సేవ చేస్తాడా..?**
**ల్యాండ్ పూలింగ్ ఉండబోదు..కాంగ్రెస్ చేస్తున్న కుట్రలే**
**అభివృద్ధి చేసే బిఆర్ఎస్‌కే పట్టం కట్టండి..**
**వర్ధన్నపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్**
**ఆరూరికి అడుగడుగునా ప్రజా స్వాగతాలు**

ఐనవోలు,నవంబర్24,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి ఆగం కావద్దని వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపాలెం, నందనం, కక్కిరాలపల్లి, పెరుమాండ్ల గూడెం, పంతిని, పున్నేలు,ఐనవోలు గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి పర్య టించారు. గ్రామ గ్రామాన డప్పుచప్పుళ్ల నడుమ బతుకమ్మలు, మహిళల కోలాటాలతో ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు మళ్లీ ఒకసారి అవకాశం ఇస్తే రాష్ట్ర రూపురేఖలు మారుస్తామని నాయకులు చెప్తున్న మాయమాటలు నమ్మి మోసపోతే గోస పడతారన్నారు.నక్సలైట్ పేరా పేదోళ్లను పొట్టన పెట్టుకొని ఎన్నో కుటుంబాల ఉసురు పోసుకున్న ఆయన పదవి విరామం తర్వాత పైసలు పెట్టి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్న నాయకుడు సేవ చేస్తాడా ప్రజలు ఆలోచించాలని కోరారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతు ందన్నారు. అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్‌కే మూడోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబీమా తరహాలోనే భూమిలేని పేదలకు రూ.5లక్షల కేసీఆర్ బీమా, సన్న బియ్యం, రూ.4వందలకే గ్యాస్ సిలండర్, రూ. 15లక్షల ఆరోగ్య భరోసా,సౌభాగ్య లక్ష్మి పేరా 57సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు రూ.3వేలు, ఎస్సీ,బీసీ, ఎస్టీ పేదలపై ఉన్న అసైన్డ్ భూములను అమ్మకం,కొనుగోలు చేసుకునే విధంగా పట్టా చేసి పాసుపుస్తకం, గృహ నిర్మాణం కోసం రూ.3లక్షలు, ఇంటి సల్దంలేని వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని వివరించారు.ఆపద సంపదలో మీ ముందున్న నన్ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జిల్లా రైతుబంధు కో-ఆర్డినేటర్ ఎల్లావుల లలితయాదవ్,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ గౌడ్, నియోజక వర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, నందనం,దర్గా సొసైటీ వైస్ చైర్మన్లు తక్కలపల్లి చందర్‌రావు, బాబు, సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి, కంజర్ల రమేష్,బాల్‌రెడ్డి, యాకర మంజుల,పిడుగు రజిత,కర్మిళ్ల ప్రేమలత పూర్ణచందర్‌రావు,కత్తి దేవేందర్ గౌడ్, ఎంపీటీసీలు తాటికాయల రమేష్, కొత్తూరి కల్పన మధుకర్,మెరుగు రాజేందర్, ఉపసర్పంచ్‌లు అడ్డగుడి సతీష్,బొల్లం ప్రకాష్, మండల నాయ కులు మజ్జిగ జైపాల్, దుప్పెల్లి కొమురయ్య, పల్లకొండ సురేష్, విజయభాస్కర్, బరిగెల సదానందం, గూబ అరుణ కుమార్, అబా ్బస్‌అలీ, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఎన్నికల విధుల్లో పోలీసుల బాధ్యతలు కీలకం

**- జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్.ఎన్ గోపాలకృష్ణ**

ప్రభాతవార్త- సుబేదారి:

ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా చర్యలు చేపట్టడంలో పోలీసుల బాధ్యత జనలర అబ్జర్వర్ డాక్టర్ హెచ్ఎన్.గోపాలకృష్ణ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 30వ తేదిన జరగనున్న ఎన్ని కలను సమర్ధ వంతంగా నిర్వహించేందుకు జనరల్ ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, రాహుల్ పంజాబ్ రావుగావాండే, పోలీస్ అబ్జర్వర్ తోగా కర్గా, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబటి కిషోర్ ఝూలతో కలిసి జిల్లా పోలీసు అధికారులతో శుక్రవారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ పక్కాగా అమలు చేయాలన్నారు. ఎలాంటి సంఘ టనలు చోటుచేసుకోకుండా అన్ని చర్యలు తీసుకో వాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలన్నారు. ఎక్కడ కూడా పొరపాటు జరగకుండా చూసు కోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లలో వెబ్‌కాస్టింగ్ ఉంటుందన్నారు. ఈవీఎం లను పోలీస్ కేంద్రాలకు తీసుకు వచ్చేటప్పుడు, పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేటప్పుడు కట్టుదిట్టమైన భద్రత ఉండాలన్నారు. ఈ నెల 29, 30వ తేదిల్లో పోలీసు అధికారులు సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులకు సంబంధించి పలు అంశాలపై పోలీస్ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.బారి, ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# కూటీర పరిశ్రమలతో మహిళలు కొత్త జీవితం ప్రారంభించాలి

**-డిఆర్‌డివో పివి మట్టపల్లి సంపత్ రావు**

సంగెం, ప్రభాతవార్త

మహిళ సంఘ సభ్యులు గ్రామాల్లో చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి వారి కుటుంబాల్లో కొత్త తరహ జీవితం ఆరంభించాలని వరంగల్ జిల్లా డిఆర్‌డివో అధికారి మట్టపల్లి సంపత్ రావు సూచించారు. సంగెం మండల పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో స్పందన వివోలోని శ్రీలక్ష్మి ఎస్‌హెచ్‌జి మహిళ సంఘం సభ్యురాలు కొంగర జ్యోతి, పిఎంఎఫ్‌ఎంఈ స్కీమ్ నందు వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి సౌజ్యనంతో పివోబి బ్యాంక్ ద్వారా సభ్యురాలు జ్యోతికి ఒక కోటి ఐదు లక్షలు నిధులు మంజూరు కావాడంతో వీటి ద్వారా గ్రామంలో సాయిరాం రైస్ మిల్లును నిర్మాణం గావించినందున డిఆర్‌డివో సంపత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు వారి యొక్క జీవనోపాధి కోసం గ్రామాల్లో కూటీర పరిశ్రమలు స్థాపించుకున్నట్లయితే వారి కుటుంబాలు కష్టాల భారీ నుండి వారు కొత్త జీవితం గడుపుతారని వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతూ వారు ప్రమణా గతంగా ఆర్థికంగా ఎదుగుతూ ఇతర కుటుంబాలకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆయన మహిళ గ్రూప్ సంఘాలకు సూచనలు ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందులు వెలిగి ఆ కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవనం గడుపు తారని వారికి ఉద్బోవించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సరిత, ఐవోబి బ్యాంక్ హన్మ కొండ బ్రాంచ్ మేనేజర్ కళ్యాణ్ సుందర్, ఫీల్డ్ ఆఫీసర్స్ సంధ్య, శివ, ఎపిఎం బి.కిషన్, సిసిలు బొజ్జ సురేష్, స్వరూపరాణి, కుమా రస్వామి, రాజయ్య, కృష్ణమూర్తి, వివోప బేబి రాణి, వివిధ గ్రామాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి :**



స్ట్రాంగ్‌రూం లను, ఈవీఎం లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. డోర్న కల్ నియో జకవర్గ రిటర్నింగ్ అధికారి నర్సింహ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవియం, వివి ప్యాట్‌ల కమిషనింగ్‌ను పరిశీలిస్తూ సంబందిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం, బీచురాజుపల్లి, ధర్మారం గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లలో వసతుల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై కలెక్టర్ బి.ఎల్.ఓలను ప్రశ్నించగా 100శాతం పూర్తి చేశామని తెలిపారు. కలెక్టర్ వెంట సహాయ రిటర్నింగ్ అధికారులు శ్రీనివాసరావు, సునిల్‌రెడ్డి, సైదులు, మరిపెడ ఎంపిడివో దన్‌సింగ్, బిఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హోమ్ ఓటింగ్‌పై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్న ఓటర్లు

కురవి,నవంబర్24,ప్రభాతవార్త



హోమ్ ఓటింగ్‌పై పోలింగ్ కేంద్రాలకు రాలేని ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెకటక్టర్ శశాంక శుక్రవారం కురవిలో చేపట్టిన హోంఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. వయోవృద్దులు కృష్ణారావు, కొమరయ్యలు హోం ఓటింగ్‌ను వినియోగించుకోవడాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంటి వద్దనే ఓటుహక్కు కల్పించడంతో బాధలు తీరాయన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడం కోసం గతంలో ఆటోలలోనూ, టూవీలర్స్ మీద, మరికొంతమంది చేతులలో ఎత్తుకొని తీసుకెళ్లడం ఎంతో బాధాకరంగా ఉండేదని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఎన్నికల కమీషన్ తీసుకున్న నిర్ణయం సర్వత్ర హర్షం వ్యక్తంచేస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారి శశాంకకు విరవించారు. కలెక్టర్ వెంట ఎంపిడివో సరస్వతి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కేసులు తగ్గించాలి

మహబూబాబాద్,నవంబర్24,ప్రభాతవార్త

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కేసులు పెరుగుతున్నందున తగ్గించేందుకు పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక కోరారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేసులు పెరుగుతున్నాయని ఎన్నికల నిబంధనలు పాటించకపోవడంతో అధికంగా కేసులు నమోదు అవుతున్నట్లు పార్టీ ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు. కేసుల నియంత్రణ పట్ల పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. సువిదా నుండి ప్రతి ఒక్కరికి సమానంగా అనుమతులు ఉండాలనే ఉద్దేశంతో ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టామని తెలియజేస్తూ పోలింగ్ గడువు సమీపిస్తున్నందున ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ ద్వారా కూడా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈవీఎంలు వివిప్యాట్‌లపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. కంట్రోల్ యూనిట్లు బ్యాలెట్ యూనిట్లు 125శాతం సిద్దంగా ఉంచుకున్నామని వివిప్యాట్‌లు 140శాతం సిద్దంగా ఉన్నాయన్నారు. అఖిలపక్ష పార్టీ ప్రతినిదుల సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, ఎలక్షన్ విభాగం అధికారులు పవన్‌కుమార్, రంజిత్, పార్టీ ప్రతినిధులు సురేష్‌నాయుడు ఐఎన్‌సి, సంపత్‌రావు బిజెపి, పెరుగు కుమార్ సిపిఐ, బిఆర్ఎస్ నుండి మార్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపిస్తే పట్టాల పంపిణీ మరింత ముందుకు

- జలగంను గెలిపిస్తే క్రమబద్ధీకరణ పట్టాలు రద్దవుతాయి
- స్థలాలే కాదు... ఇండ్లలోను బోర్డు పెడతాడు..
- మున్సిపాలిటీలో 13 వేల పట్టాలు పంపిణీ చేశా
- కొత్తగూడెం, రామవరం ప్రాంతాలను అభివృద్ధి చేసింది నేనే
- తాగునీటి సమస్యను పరిష్కరించినా
- ఎన్నికల ప్రచారంలో వనమా, ఎడవల్లి, కోనేరు



**కొత్తగూడెం, నవంబర్ 24- ప్రభాతవార్త:** తనను మరోసారి గెలిపిస్తే పట్టాల పంపిణీ కార్యక్రమం మరింత ముందుకు సాగుతుందని కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జలగం వెంకటరావును గెలిపిస్తే క్రమబద్ధీకరణ పట్టాలు ఆగిపోతాయని, ఖాళీ స్థలాలే కాదు ఇండ్లలోను బోర్డులు పెడతాడని జలగంను గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగూడెం, రామవరంలలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణలతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తప్ప గతంలో గెలిచిన వారు చేసింది ఏమీ లేదన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలు నివసించే ఇండ్లకు హక్కు ఉండేది కాదని, 13 వేల పట్టాలను పంపిణీ చేసి వారికి హక్కును కల్పించామన్నారు. తనను గెలిపిస్తే క్రమబద్ధీకరరణ పట్టాల పంపిణీ ఆగదని, జలగంను గెలిపిస్తే పట్టాల జారీ మాట ఏమో కానీ ఉన్న పట్టాలను రద్దు చేయడం ఖాయమన్నారు. కిన్నెరసాని జలాలతో కొత్తగూడెం, రామవరం ప్రజల దాహార్తిని తీర్చానని, తాగునీటి సమస్యను పరిష్కరించిన తనకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. కొత్తగూడెం, రామవరం ప్రాంతాలను అభివృద్ధి చేసింది నేనేనని, నియోజకవర్గంలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను జంట నగరాలుగా తీరినచదిద్దడమే తన లక్ష్యమన్నారు. మోసపూరిత మాయమాటలు , డబ్బు సంచులతో వచ్చే వారి మాటలు నమ్మవద్దని అన్నారు. కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ





కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

-పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24 ః** ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాండుకుంటామని, అన్ని రకాలుగా అండగా ఉంటానని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో జరిగిన కట్టుమల్లారం, గనిబోయినగుంపు గ్రామాల్లో చెందిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోజరిగిన అభివృద్ధికి అకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి పెద్ద సంఖ్యలో ప్రజలు క్యూ కడుతున్నారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ఎ ప్రవేశపెట్టి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమకు శ్రీరామరక్షఅని అన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపిన అని అన్నారు. మరోసారి ప్రజలు కారుగుర్తకు ఓటువేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. తొలుత ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ ఓవరాల్ పనులను పరిశీలించిన జెన్కో డైరెక్టర్

**పాల్వంచ, నవంబర్ 24 – ప్రభాతవార్త:**



కేటీపీఎస్ 6వ దశ 11వ యూనిట్ ఓవరాల్ పనులను డైరెక్టర్ థర్మల్ బి.లక్ష్మయ్య శుక్రవారం పరిశీలించారు. గత నాలుగు రోజుల క్రితం యూనిట్లు ఉత్పత్తి నిలిపివేసి ఓవరాల్ పనులు చేపడుతున్నారు. ఈ నేపద్యంలో యూనిట్ యొక్క భాగాల పనితీరు సామర్థ్యం తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలన చేశారు. ఉత్పత్తిలో ఎలాంటి ఆటంకం కలగకుండా తిరిగి యూనిట్లు నడిపించేందుకు ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిజన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వారి వెంట సీఈ ఎం. ప్రభాకర్‌రావు, ఎస్ఈలు, డీఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుకోవాలి

- తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ వేసిన 939 మంది : కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 24 – ప్రభాతవార్త:** పోలింగ్ విధులు కేటాయించిన సిబ్బంది శుక్రవారం 939 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పినపాకలో 308 మంది, ఇల్లెందులో 118 మంది, కొత్తగూడెంలో 211 మంది, అశ్వారావుపేటలో 221 మంది, భద్రాచలంలో 81 మంది వినియోగించుకున్నట్లు చెప్పారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగానికి ఐదు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న సిబ్బంది అదే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఈ నెల 28వ తేదీ వరకు సమయం ఉందని అన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

-కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

-అచ్యుతాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక






**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భద్రాచలం డివిజన్‌లోని ఏజెన్సీలో ఉన్న గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని భద్రాచలం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పొదెం వీరయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలంలోని అచ్యుతాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం కృష్ణవేణి పొదెం వీరయ్య సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. భద్రాచలంలో జరిగిన ఒక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కండువాను ఆమెకు కప్పి ఆ పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, భద్రాచలం నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అయిన నన్ను నియోజకవర్గ ప్రజలు గెలిపించుకుంటే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని అచ్యుతాపురం, గంగోలు, నడికుడి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల నుండి అనేక కుటుంబాలు పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాస్, బత్తుల శోభన్‌బాబు, తెల్లం హరికృష్ణ, కనుబుద్ధి దేవా, తోటమళ్ళ సంగీతరావు, తోటమళ్ళ సుధాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ సర్కార్లకు బుద్ధి చెప్పే టైం వచ్చేసింది

- కేసీఆర్ డబ్బులు వెదజల్లి గెలవాలని అనుకుంటున్నాడు...
- ఇక రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే...
- కొత్తగూడెం రోడ్‌షోలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కొత్తగూడెం, నవంబర్ 24 - ప్రభాతవార్త:**

బీఆర్ఎస్, బీజేపీ సర్కార్లకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, కాంగ్రెస్ విజయభేరి మోగించి అధికారం చేపట్టనుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగూడెంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్‌షోలో ఆయన సీపీఐ అభ్యర్థి కూనంనేనితో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు గిరిజనులకు రూ.6 లక్షలు, గిరిజనేతరులకు రూ.5 లక్షల డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తాం. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు మంజూరు చేస్తాం. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని మేలలు జరుగుతాయి. గిరిజన ప్రాంతాలో పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాం. రాష్ట్రం మొత్తంలో సుమారుగా 8 లక్షల ఎకరాలు పోడు భూములకు అన్నింటికీ పోడు భూముల పట్టాలు ఇస్తాం. ఇవన్నీ రావాలంటే ... కావాలంటే కొత్తగూడెంలో కంకీ కొడవలి గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలి. కేసీఆర్ అక్రమంగా సంపాదించిన లక్ష కోట్లు పెట్టి మళ్లీ సీఎం కావాలని పగటి కలలు కంటున్నాడు. మనందరి కష్టార్జితాన్ని దోచుకొని మళ్లీ డబ్బులు పంచుతూ గెలవాలనే ఆలోచనలో ఉన్నాడన్నారు. తెలంగాణ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్నాయని, కష్టపడి చదివితే పేపర్ లీకులు చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తే, తెలంగాణ బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తోందని అన్నారు. ఇదంతా ప్రజలను దోచుకునేందుకు చేస్తున్న కుట్ర అన్నారు. ఈ రోడ్‌షోలో కాంగ్రెస్ బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి నారాయణ, రామకృష్ణ, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీలు బంగాళాఖాతంలో కొట్టుకుపోతాయి

-పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:**

ఎన్నికల సుడిగుండంలో బిఆర్ఎస్, బిజేపి పార్టీలు బంగాళాఖాతంలో కొట్టుకుపోతాయని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం రాత్రి గువ్వలగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన సభలలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఈఎన్నికలలో ప్రజలు ధర్మం కోసం పోరాడుతున్న కాంగ్రేస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజలు బాగుండాలంటే ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సాధ్యమని ఆయన చెప్పారు. అరవైఏళ్ళ తెలంగాణ ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రేస్ పార్టీయేనని ఆయన అన్నారు. కేసిఆర్

మాయమాటలు నమ్మి రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలు కేసిఆర్‌కు పట్టం కట్టారని ఆయన చెప్పారు. తెలంగాణకు కేసిఆర్ చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. స్వప్రయోజనాల కోసమే తెలంగాణను కేసిఆర్ వాడుకున్నాడని ఆయన అన్నారు. కాంగ్రేస్‌ను అధికారంలోకి రాకుండా బిఆర్ఎస్, బిజేపి పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. బిజేపి, బిఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధం అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, స్దానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, మైసా శంకర్, వంగవీటి నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కొమ్మూరి నరేష్, కోనేరు కిశోర్, వేగినాటి లక్ష్మీనారాయణ, పిట్టల వెంకన్న, కడియాల శ్రీనివాసరావు, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, రాయపూడి నారాయణరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు తదితరులు పాల్గొన్నారు.






# సమాచారం మాకు.. బహుమతి మీకు

మావోయిస్టుల సమాచారం కోసం గ్రామాల్లో వాల్ పోస్టర్లు

అగ్రనేతల సమాచారం

ఇస్తే రూ.5లక్షలు నగదు ప్రోత్సాహకం

గ్రామాల్లో పోస్టర్లు వేయించిన పోలీసులు

**కరకగూడెం, ప్రభాతవార్త:**

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తమ ఉనికిని చాటేందుకు ఛత్తీస్‌గఢ్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి మావోయిస్టులు అగ్రనేతలు ప్రవేశించారనే సమాచారంతో కొద్ది రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల తధితర మండలాల ఏజెన్సీ గ్రామాల అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. శుక్రవారం కరకగూడెం ఎస్సై రాజారాం ఆద్వర్యంలో కరకగూడెం మండలంలోని పలు గ్రామాల్లో వాల్‌పోస్టర్లు వేయించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజారాం మాట్లాడుతూ ఫోటోలో ముద్రించిన వ్యక్తులు ఎవరైని కనిపించినట్లైతే వెంటనే క్రింద సూచించిన ఫోన్ నెంబర్లకు వెంటనే సమాచారం అందిచాలని ఎవరైన అనుమాన స్పదంగా అపరిచిత వ్యక్తులు ఏదైన ప్రదేశంలో కనిపించినట్లైతే ఆలస్యం చేయకుండా కరకగూడెం పోలీస్ స్టేషన్ నంబర్‌కు సమాచారం తెలపాలని సూచించారు. అసాంఘీక శక్తుల వలన అభివృద్ధికి ఆటంకమే కాని ప్రయోజనం లేదని ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకొని అభివృద్ధికి సహకరించాలని అన్నారు..

# ఈవీఎం,వీవీపాట్స్‌ల కమిషనింగ్ ప్రక్రియ నిర్వహణ

-పినపాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్‌జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24 :**



ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల కోసం మణుగూరు కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం వద్ద ఈవీఎం, వీవీపాట్స్‌ల కమీషనింగ్ ప్రక్రియ నిర్వహించినట్లు పినపాక రిట ర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ శుక్రవారం తెలిపా రు. కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో ముస్లిం మైనార్టీ కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**



భద్రాచలం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో ముస్లిం మైనారిటీ సంఘం నుండి 50 కుటుంబాలు ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, ఏఐసిసి నాయకులు బుడగం శ్రీనివాస్, ఎస్సి సెల్ జిల్లా నాయకులు చింతిరేలా రవి కుమార్, పట్టణ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్, మైనారిటీ సంఘ సభ్యులు జిందా, మస్తాన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎలక్షన్ విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కోసం ఏర్పాట్లు పూర్తి**

**పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24 :**
ఈనెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగిన పీవోలు,వోపీవోలు, పోలీస్ అధికారులు, మైక్రో అబ్జర్వర్‌లు, ఎలక్షన్ విధులు నిర్వహించే అధికారులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకోవాలని పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 25న పినపాక నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగిన పీవోలు,వోపీవోలు, పోలీస్ అధికారులు, మైక్రో అబ్జర్వర్‌లు, ఎలక్షన్ విధులు నిర్వహించే అధికారులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకునేందుకు మణుగూరు ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాల్ నందు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించే రేగాను గెలిపించాలి

**అఖిలపక్ష ఆదివాసీ సంఘాల జిలా కన్వీనర్ వజ్జా నర్సింహారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24 :**
ప్రజా సమస్యలు పరిష్కరించే పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావును తెలిపించాలని అఖిలపక్ష ఆదివాసీ సంఘాల జిల్లా కన్వీనర్ వజ్జా నర్సింహారావు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ మడి శంకర్‌లు అన్నారు. శుక్రవారం మణుగూరు పట్టణంలోని మౌనిక రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పినపాక నియోజకవర్గం కోసం ఎంతో కృషి చేసిన పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగాకు తమ సంపూర్ణ మద్దుతు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు దగ్గరగా ఉండి అభివృద్ధికి కృషి చేసే కావాలా..ప్రజలకు దూరంగా పెత్తందారుల చేతుల్లో ఉండే వారు కావాలో తేల్చుకునే సమయం వచ్చిందన్నారు. మరోసారి రేగా కాంతారావును గెలిపించి ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి, ప్రజా సంక్షేమ కాపాడుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష ఆదివాసీ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానం

**జైభారత్ జస్ట్ ఓట్ తెలంగాణ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కే. సుభానీ**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24 :**
ఓటు అమ్ముకుంటే బ్రతికిఉన్నా శవంతో సమానం అని జైభారత్ జస్ట్ ఓట్ తెలంగాణ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కే. సుభానీ, కార్యదర్శి ఖదిజ్ఞాసి వీరయ్య అన్నారు. మణుగూరు అంబేద్కర్‌సెంటర్‌లో శుక్రవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి-ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి అంటూ.. ఓటు అమ్ముకుంటే బ్రతికిఉన్నా శవంతో సమానం అనే పోస్టర్లను జైభారత్ ఆధ్వర్యంలో గ్రామా గ్రామనికి తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో విజయలక్ష్మి,రమణ, త్రిమూర్తులు, బట్టా చిరంజీవి, నానిలు పాల్గొన్నారు.

## రైతుల గుండెల్లో గుబులు రేపుతున్న తుఫాన్

**మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త**
బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనద్రోని ప్రభావంతో మండల వ్యాప్తంగా కురుస్తున్న చిరుజల్లులతో వరి, పత్తి రైతుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. మండల వ్యాప్తంగా వందల ఎకరాల్లో సాగు చేసిన వరి, పత్తి పంటలు చేతికందే దశలో ఉండడంతో ఇదే సమయంలో కురుస్తున్న జల్లులతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వేల రూపాయల పెట్టుబడితో సాగు చేసిన పంటలు కోతకొచ్చే సమయంలో వర్షం వలన తడిసి సరియైన ధర రాక కనీసం పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## మీబిడ్డను మరొకసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి

**-కరోనా సమయంలో మీవెంటే ఉన్నాను**
**-గ్రామాల్లో పల్లె దావఖానాలకు భవనాలు**
**-స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేశాం**
**-రైతులకు నష్టపరిహారం అందించాం**



**దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త**
నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మీ బిడ్డను మరొకసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి అని నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేశవపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం లక్ష్మింపురం, బందంపల్లి, దేశాయిపల్లి, గుడిమహేశ్వరం, జాఫర్‌పల్లి, తొగర్రామయ్యపల్లి, దుగ్గొండి, మైసం పల్లి, గోపాలపురం, గ్రామాల్లో ప్రచారం చేశారు. ముందుగా మహిళలు బతుకమ్మలు, కోలా టాలు, డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు 11వేల ఎకరాలకు నష్టపరిహారం రాష్ట్ర ముఖ్యమంత్రితో అందేవిధంగా చేశామన్నారు. కరోనా వైరస్ సమయంలో ప్రజలకు ఐసోలేషన్ ఏర్పాటు చేయించి ప్రజల వెంటనే ఉన్నానన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ పార్టీ డెంజర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 24గంటలు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తు ంటే మూడు గంటల విద్యుత్ రైతులకు చాలు అనడం సిగ్గుచేటు అన్నారు. మూడోసారి కేసిఆర్ ముఖ్య మంత్రిగా అయ్యేలా ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమించాలన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు, మౌళిక వసతులు కల్పించేవిధంగా చేశామన్నారు. మీరు ఆపదలో ఉంటే ఐదు నిమిషాల్లో ఫోన్ చేస్తే మీ మధ్యలో ఉన్నానన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మీ బిడ్డలా ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. కేసిఆర్‌ను మరొకసారి గెలిపిస్తే ఉచిత భీమా ఐదు



లక్షలు 18 సంవత్స రాలు నిండిన మహిళలకు మూడు వేల రూపా యలు ఇస్తారన్నారు. నర్సంపేట డివిజన్‌లో 400 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రేవూరి నారా యణరెడ్డి, పాండవుల సురేందర్, పాశం పోషాలు, నీలం పైడయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మామునూరి సుమన్, మోర్తాల రాజు, ఊరటి మైపాల్‌రెడ్డి, బొమ్మగాని రవికుమార్, తోకల నర్సింహారెడ్డి, మురళి, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, బొంత సాయికుమార్, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్ స్వామి, తోకటూరి రాజు, జనార్ధన్‌రెడ్డి, ఊరటి రవి, మేర్గు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కార్యాలయం పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక అబ్జర్వర్లు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా ఎన్నికల కార్యాలయంను రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక జనరల్ అబ్జర్వర్లు సందర్శించి పరిశీలించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక జనరల్ అబ్జర్వర్ అజయ్ వినాయక్ ఐఏఎస్, ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా ఐపీఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వరన రవిష్‌గుప్తా, పోలీస్ అబ్జర్వర్ సుజిత్ కుమార్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు, డీసీపీ సీతారాం, రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, మురళీకృష్ణ, రామ్మూర్తిలతో కలిసి జిల్లా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్‌రూంలు, వీడియో సర్వేలైన్స్ సిస్టం, ప్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్ పనితీరు, మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్‌సెల్, సోషల్‌మీడియా మానిటరింగ్ సెల్‌లను పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకున్న చర్యలను స్వయంగా ఆయన పరిశీలిచారు.



అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ, జనరల్ పరిశీలన వివరాలు నోడల్ ఆఫీర్లు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం రోజువారి వివరాలు, జనరల్ వ్యయ పట్టికలు, సీజింగ్ చేసిన వివరాలు, ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆదాయపు పన్నుశాఖ, బ్యాంకింగ్ రోజువారి లావాదేవీలు, అనుమానిత చెల్లింపు వార్తలు, సోషల్ మీడియా వాట్సప్, ఫేస్‌బుక్ యూట్యూబ్, ఇంస్ట్రాగామ్‌లను నిత్యం గమనిస్తూ ఇప్పటివరకు సీజింగ్‌చేసిన వివరాలు నమోదు చేసిన పోలీస్‌కేసుల పరిష్కారం సమాచారం సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝు మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ ల పరిధిఓ ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక విభాగాల నోడల్ అధికారులను నియ మించి ప్రతీరోజు ఉదయం సాయంత్రం పక్కాగా విధులు నిర్వహించి భద్రత చర్యలు తీసుకుని పకడ్బందీగా విధులు నిర్వహించడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారు స్పెషల్ అబ్జర్వర్లకు వివరించారు. సమీక్షా సమావేశంలో ఉప ఎన్నికల అధికారిణి సుహాసిని, ఎలక్షన్ నోడల్ ఆఫీసర్స్ సయ్యద్ ఇస్మాయిల్, వినోద్‌కుమార్, ఏసీపీలు, ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ కె.రాంప్రసాద్, ఈడియం దుర్గారావు, కలెక్టర్ ఏవో రవీందర్, విక్రమ్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ సునామికి బిఆర్ఎస్ గల్లంతు

## -మహబూబాబాద్ రోడ్‌షోలో భారీ సంఖ్యలో కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**మహబూబాబాద్, నవంబర్24, ప్రభాతవార్త**

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సునిమికి బిఆర్ఎస్ గల్లంతు అవుతుందని తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్, సిపిఐ నాయకులతో కలసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆధరణ చూస్తుంటే మానుకోటలో భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్‌లోకి వలసలు వస్తున్నారన్నారు. బిఆర్ ఎస్ హాయంలో అర్హులైన ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందలేదని వారి అనుచర వర్గానికే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డాడు. పథకాల పేరుతో నాయకులు లక్షల్లో దండుకున్నారని విమర్శించారు. గత పెదేళ్లలో చేసిందేమి లేదని అభివృద్ధి పేరుతో కోట్లల్లో ప్రజాధనాన్ని వృదా చేశారన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో నిరుద్యోగం పెరిగిపోయిందని కనీసం ఒక్క నోటిఫికేషన్ కూడా భర్తీ చేయలేదని, నోటిఫికేషన్‌ల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని, పేపర్ లికేజిలు జరిగినా ఇంతవరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటిలు అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతుభరోసా కింద ప్రతి ఏటా రైతులకు, కౌలురైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు రూ.500బోనస్ చెల్లిస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లులేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్



స్కూల్స్, చేయూత కింద రూ.4వేల పెన్షన్, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యభీమా తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు రూ.2లక్షల రుణమాఫి ఏకకాలంలో, రూ.3లక్షల వడ్డిలేని రుణాన్ని ఇస్తామన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ చేతి గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమామురళినాయక్, సిపిఐ నాయకులు అజయ్‌సారధి, చిందిరాల జ్ఞానేశ్వర్, శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు గుప్తా, పోతురాజు, మోహన్‌లాల్, కాట భాస్కర్, గుగులోతు వెంకట్‌నాయక్, రవినాయక్, లింగాల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలను అరికట్టడం మనందరి బాధ్యత

**మరిపెడ, నవంబర్24, ప్రభాతవార్త**

బాలికల అక్రమ రవాణాను అరికట్టడం మనందరి బాధ్యత అని జిల్లా కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణాపై పాఠశాల ప్రిన్సిపల్ సరిత అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ బాలల హక్కులు, సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, బాల్య వివాహాలు, వాటి వల్ల వచ్చేఅనర్థాలు, నిర్మూలన చట్టాల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా నేటి సమాజంలో బాలలు ప్రేమపేరుతో, ఉద్యోగాల పేరుతో బాలికలను మోసం చేసి అక్రమ రవాణాకు గురిచేసి వ్యభిచార గృహాల్లో



అమ్మేస్తున్న సంఘటనలను తెలియజేశారు. బాలికలు చదువుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని భవిష్యత్తును పాడు చేసుకోకుండా శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సంస్థ మండల కోఆర్డినేటర్లు శిరీష, నిర్మల, సుమారు 200మంది బాలికలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు మరో సర్పంచ్ రాజీనామా

**భూపాలపల్లి, నవంబర్24, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్‌కు మరో సర్పంచ్, ఎంపిటీసి రాజీనామా చేశారు. దీంతో బిఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. భూపాలపల్లి నియోజక వర్గంలోని రేగొండ మండలం మడతపల్లి (కాకర్లపల్లి) సర్పంచ్ సూర స్వాతి, ఎంపిటీసీ ఆమే భర్త సుధాకర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ ఆ పార్టీ అద్యక్షులు కేసిఆర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ



నుండి గెలిచిన అనంతరం భార్యభర్తలం ఇద్దరం ప్రజా సంక్షేమం కోసం పనిచేయటం జరిగిందన్నారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిలు నియంత పోకడలకు పోతూ, పేద ప్రజల భూములను కబ్జా చేసి ప్రశ్నించిన వారిపై కేసులను బనాయించటం జరిగిందని ఆరోపించారు. ఈ క్రమంలో ప్రశ్నించినందున ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకున్నందుకు జైలుకు పంపించి మనోవేదనకు గురిచేసినందున పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు.

# నేడు బీజేపీ విజయ సంకల్ప సభ

**భూపాలపల్లి, నవంబర్24, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం బీజేపీ ఆద్వర్యంలో విజయ సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు నియోజక వర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గ వ్యాప్తంగా బీజేపి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి సుముఖత వ్యక్తం చేయటంతో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మంద కృష్ణమాదిగ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే మద్దతు ప్రకటించగా ప్రచారంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గోంటున్నారు. భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం సకల జనుల సౌభాగ్య భూపాలపల్లి నిర్మాణం కోసం విజయ సంకల్ప సభను ఉదయం 10 గంటలకు ఐటిఐ కాలేజి ప్రాంగణం పక్కన గల ఖాళీ ప్రదేశంలో నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సభకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరు అవుతున్నందున అన్ని వర్గాల ప్రజలు పాల్గోని విజయవంతం చేయాలని చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు.




## ఆంగ్లభాష పై నైపుణ్యం అవసరం : ప్రిన్సిపాల్ శ్రీనివాస్



**ఇల్లందు, అర్బన్, నవంబర24, ప్రబాతవార్త:**

ప్రతి విద్యార్థికి ఆంగ్లభాష పై అవగాణ, నైపుణ్యం అవసరమని మణుగూరు ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఇంగ్లీష్ ఆసిస్టెంట్‌ప్రొపేసర్ తోడేటి రాజులు అన్నారు. శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బిందుశ్రీ అధ్యక్షతన నిర్వహించచిన ఆంగ్లభాషను నేర్చుకోవటానికి ఇందుకు అవసరమైన మెలుకవలు తెలసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటి పోటీ ప్రపంచలో ఇంగ్లీష్ భాష నైపుణ్యం అవసరమన్నారు. ఈ భాషను ఆసక్తితో నేర్చుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన పలు చిట్కాలు ఉన్నాయని అవాటిని నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ కోర్డినేటర్ కిరణ్, అకడమిక్ కోర్డినేటర్ శేఖర్, చెంచు రత్నయ్య, ఇంద్రాణి, రమేష్, సరిత, సురేందర్, రాజు తదితరులు పాల్గోన్నారు.

## అవగాహనతో ఎంతిటి ప్రమాదకరమైన జబ్బునైన అరికట్ట వచ్చు



**ఇల్లందు, అర్బన్, నవంబర24, ప్రబాతవార్త:**

ఈ ప్రపంచంలో ఎంతటి ప్రమాదకరమైన జబ్బునైన అరికట్టాలి అంటే ముందుగా అ జబ్బు, వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని టీజీటీఎంఎంప్రోగామ్ మేనేజర్, స్వామి, వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగ నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగ ఇల్లందుప్రభుత్వ డిగ్రీ కళాశాలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఏయిడ్స్ వ్యాధికి మందులేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. సురక్షితమైన లైంగిక సంబంధాలు, రక్త మార్పిడి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తద్వార ఈ వ్యాధి విస్తరణను అరికట్ట వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమన్వయంతోవిధులునిర్వహించాలి

**మరిపెడ, నవంబర్24, ప్రభాతవార్త**



వైద్యసిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ మానస అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యసిబ్బంది స్థానికంగా ఉండడంతో పాటు రోగులకు అందుబాటులోఉండి సేవ చేయాలన్నారు. గ్రామాలతో పాటు గిరిజన తండాలలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వైద్యసిబ్బంది రోగుల పట్ల దురుసుగా కాకుండా స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ ధవాఖానాలపై నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ షుగర్ సిబ్బంది తీరుపై రైతుల నిరసన

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: కాకతీయ షుగర్ కర్మాగార యాజమాన్యం, సిబ్బంది తీరుపై అశ్వారావుపేట మండల రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానికంగా మండలంలోని చెరుకు రైతులు సమావేశమయ్యారు. అశ్వారావుపేట రైతులకు చెందిన చెరుకు పంట మధుకాన్ షుగర్ కర్మాగారానికి వెళ్తున్న క్రమంలో కాకతీయ కర్మాగారానికి చెందిన సిబ్బంది అడ్డుకోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చెరుకు సాగు చేసే రైతులు జిల్లాల విభజన అనంతరం తమ చెరుకు పంటను 5,6 సంవత్సరాలుగా మధుకాన్ షుగర్ కర్మాగారానికి తరలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇటీవల కాలంలో కల్లూరు కాకతీయ షుగర్ యాజమాన్యం ఇక్కడ చెరుకు పంటను తమ ఫ్యాక్టరీకి పంపించాలని కోరగా మద్దతు ధర ఇస్తున్న మధుకాన్‌కే అమ్ముతామని తేల్చిచెప్పడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రైతులు తరలిస్తున్న చెరుకు లారీలను అక్రమంగా ఆపి డ్రైవర్లను బెదిరిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాకతీయ ఫ్యాక్టరీ తీరుపై మండిపడ్డారు. తాము మధుకాన్‌తోనే ఒప్పందం చేసుకున్నామని తాము ఏకగ్రీవంగా మధుకాన్‌కే చెరుకు సరఫరా చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి శ్రీనివాసరావు, చిన్నంశెట్టి శ్రీను, చిన్నంశెట్టి రాంబాబు, మెట్ల తులసీరావు, కొత్త ప్రవీణ్, చిన్నంశెట్టి కామేష్, మూల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# జయముఖీలో అభిజ్ఞాత-23 ప్రారంభం

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ఐఈఈఈ స్టూడెంట్ చాప్టర్, ఐఈఈఈ కాలోబరటెక్ సమన్వయ ఆధ్వర్యంలో రెండు రోజుల నేషనల్ లెవల్ టెక్నికల్ ఫేస్ట్ అభిజ్ఞాత-23 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల యాజమాన్యం శంకర్ రెడ్డి ముఖ్య అతిథి ఎన్ఐటిడబ్ల్యు వరంగల్ ప్రొఫెసర్ శివర్మన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శివవర్మన్ మాట్లాడుతూ ఏఐఎంఎల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి క్లుప్తంగా వివరించి, విద్యార్థిని విద్యార్థులు పలు సాంకేతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ఉన్నత విద్యలో రానించలని తద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నని తెలియజేశారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ తయారీ విధానంలో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.శ్రీనివాస రావు, అకాడమీ డీన్ ఎండీ హమీద్ పాషా, అభిజ్ఞాత ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అండ్ ఈఈఈ విభాగ అధిపతి రజినికుమార్, డబ్ల్యుఐఈ అడ్వైసర్ డా.సంధ్యారాణి, సీఎస్ఏ అడ్వైసర్ డా.షేక్ మస్తాన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 9వ రోజు కొనసాగిన మహా అన్నదానం

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహా అన్నదాన కార్యక్రమంలో 9వ రోజు కొనసాగుతూ దాతలుగా పబ్బ శివ దీప్తి, గట్టు మహేష్ బాబు పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ వాస్తవ్యులు ఎస్డీ మిషాల్ జన్మదిన సందర్భంగా తల్లి జీను కేరళ వాస్తవ్యులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలను స్వీకరించి స్వామివారి అభిషేకాలలో భాగంగా నైవేద్యం సమర్పించి మాలధర స్వాములకు ఘనంగా అన్నదానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, పాలకుర్తి శ్రీనివాస్ గుప్తా, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజు గుప్తా, శ్రీరాముల కార్తీక్, మిడిదొడ్డి బాబురావు, చిలువేరు వెంకటరాజ్యం సత్తెమ్మ, అవరాధపు కుమారస్వామి, కొల్లూరి లక్ష్మీనారాయణ, కాట రఘు, ఆలయ గుమస్తాలు దేశి రాము, పూల శ్రీధర్, భరత్, తివారి సాహు, ఆలయ కమిటీ, వంటశాల గోపి లక్ష్మిల బృందం, భక్తులు, గురుస్వాములు పాల్గొన్నారు.



# పుట్ట మధుకు హమాలీ సంఘం మద్ధతు

మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త: మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ముక్తేశ్వర హమాలీ సంఘ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధుకు పూర్తి మద్దతు తెలుపుతూ శుక్రవారం సంఘంలోని 50మంది సభ్యులు బిఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. పుట్ట మధు గెలుపు కోసం తనవంతు సహకారం అందిస్తామని, బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సంఘం అధ్యక్షులు ఆషాఢపు సతీష్ అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట రవి గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్క ప్రకాష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మల్క రాజేశ్వర రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరనేని రాజేశ్వర రావు, మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, బీసీ మండల నాయకుడు గుమ్మడి రవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# అశ్వారావుపేట వార్త

## 17వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన దార్లరమాదేవి



నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: పెద్దన్న గెలుపే ధ్యేయంగా శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ 17వ వార్డులో పట్టణ బిఆర్ఎస్ మహిళ ఇంచార్జ్ దార్ల రమాదేవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 17వ వార్డులోని ప్రతి ఒక్కరూ పెద్దన్న గెలుపుకై మేము సైతం అంటూ ముక్తకంఠంతోటి ముందుకు వస్తున్న 17వ వార్డు ప్రజలు ఈ నెల 30వ తారీఖు రోజు కారు గుర్తుపై ఓటు వేసి పెద్దన్న గెలిపిస్తామని ప్రజలు చెప్పున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ మహిళ అధ్యక్షురాలు వాసం కరుణ, 17వ వార్డు కౌన్సిలర్ గోలియా నాయక్, టిఆర్ఎస్ నాయకులు మరియు మహిళా నాయకులు గాద శైలజ, వడ్లకొండ స్వరూప, సరిత, స్వాతి, రేణుక, రజిని, సాంబలక్ష్మి, రజిత, మహిళ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరుకున్న చల్ల కరుణాకర్



నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: సొంత గూటికి చల్ల కరుణాకర్ చేరుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విజన్‌తో ముందుకు పోయే నాయకుడని అన్నారు. ఆ నాయకుని ఆధ్వర్యంలోనే బిఆర్ఎస్‌లో ఉంటానని చెప్పి కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేత కండువా కప్పుకున్నారు. జై తెలంగాణ అని చల్ల కరుణాకర్ జై కొట్టారు.

## బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త: మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన కందికొండ రాజు ఇటీవల కాలుజారి పడగా తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా గాయాలయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పావం పోషాలు ఎంపిటిసి మోర్తాల రాజు, నర్సంపేట మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తోటకూరి రాజు, కందికొండ రవీందర్, బొమ్మెనపోయిన శోభన్, నల్లబెల్లి శోభన్, బొమ్మెన శ్రీశైలం, కుడుతల రాజీరు, లవకుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






# పాత శివాలయంలో కార్తీకమాస మహోత్సవ పూజలు

వైరా,నవంబర్24,ప్రభాతవార్త: వైరా పట్టణంలో ఉన్న శాంతినగర్ నందు శ్రీ శృంగేరి జగద్గురు శ్రీ జ్ఞానానందనాథ ఆశ్రమం శ్రీరాజరాజేశ్వరి సమేత వారి దేవాలయం పాత శివాలయం నందు విశేష అభిషేక అర్చన హోమ కార్యక్రమాలు శ్రీశ్రియానందనాథ శ్రీవిద్యానందనాథ గురువుదేవుల ఆశీస్సులతో కార్తీకమాస పూజ మహోత్సవాలు కార్యక్రమాలు జరుగుతాయని శివాలయం ఆలయ ప్రధాన





అర్చకులు శ్రీవేదమూర్తులు కేతముక్కల సురేష్‌కుమార్ శాస్త్రి తెలిపారు. ఈ నెల14వ తారీఖు నుండి కార్తీకమాసం ప్రారంభం నుండి ప్రతిరోజు రుద్రాభిషేకములు, ఆకాశ దీపారాధన ప్రారంభమయ్యాయని తెలిపారు. 25వ తారీఖు త్రయోదశి శనివారం శని త్రయోదశి నవగ్రహ పూజలు శనికి తైలాభిషేకం 26వ తారీఖు ఆదివారం కార్తీకపౌర్ణమి సాయంత్రం నాలుగు గంటల నుండి కార్తీక దీపోత్సవం 360 బత్తులు వెలిగించి అమ్మవార్ల విశేష అలంకరణ దర్శనములు ఉంటాయని తెలిపారు. 27వ తారీఖు కార్తీకపౌర్ణమి తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఉంటాయని, నాల్గో తారీఖు సప్తమి సోమవారం 9గంటలకు శ్రీరుద్ర సహిత చండీ సప్తశతి హోమము 11వ తారీఖు చతుర్ధశి సోమవారం 360 శివలింగములకు ఏకాదశ రుద్రాభిషేకములు సాయంత్రం లక్ష బిల్వార్చన శివ పడిపూజ నీరాజన మహామంత్ర పుష్పం 12వ తారీఖు అమావాస్య మంగళవారం కూష్మాండ పూజలు నవగ్రహ సహిత శ్రీమహా మృత్యుంజయ హోమాలు ఉంటాయని సురేష్‌శాస్త్రి తెలిపారు. కార్తీకమాస చివరి రోజున మార్గశిర శుద్ధ పౌర్ణమి బుధవారం శ్రీరాజరాజేశ్వరి సమేత శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకములు మహిళలచే సామూహిక కుంకుమార్చన నీరాజనం మహా మంత్రపుష్పం అనంతరం ఆకాశదీప ఉద్వాసనతో కార్తీకమాస పూజలు పూర్తవుతాయని తెలిపారు. కార్తీక మాసం నెల రోజులు అభిషేకము లింగార్చనకు కుష్మాండ పూజకు స్వామి వ్రతానికి నెలరోజులు



గోత్రనామాలకు రూ.5864లు చెల్లించామని తెలిపారు. నెలరోజులు కార్యక్రమాలను అభిషేక్ అర్చన హోమ కార్యక్రమాలు ఇంగువ ఉమాశంకర్‌శాస్త్రి కేతముక్కల అనిరుద్ధశర్మ ఆధ్వర్యంలో జరుపబడతాయని తెలిపారు.

# పుణ్యపురం పాఠశాలకు టివి వితరణ

వైరా,నవంబర్24,ప్రభాతవార్త: వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు రూ.15వేలు విలువైన లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో అందించారు. పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందించాలని అదేవిధంగా సాంకేతికంగా వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు వారికి అవసరమైన సాంకేతికపరమైన వసతులు కల్పించడంలో లయన్స్‌క్లబ్ వైరా ముందుంటుందని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. పుణ్యపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు పోలూరి సనత్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్లబ్ సభ్యులు కొణతాలపల్లి నగేష్ యొక్క ధాతృత్వంతో పాఠశాల పిల్లలు వీక్షించేందుకు ఉత్సాహాన్ని నింపేందుకు, చదువు పట్ల అవగాహన, ఆసక్తిని పెంచేందుకు , ప్రత్యక్షంగా చూడలేని ఎన్నో విషయాలను, కథలను, నాటికలను, నాటకీకరణలను, గతంలో జీవించి ఉండి ప్రస్తుతం కనుమరుగైనటువంటి ఎన్నో విషయాలను టివి ద్వారా చూసి వాటిపై పూర్తిగా అవగాహన పెంపొందించుకోవడానికి అనేక ఇతర




భాషలను నేర్చుకోవడానికి దృశ్య శ్రవణ పరికరాలు ఉపయోగపడతాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని రూ.15వేలు విలువ చేసే ఎల్ఈడి టివిని పాఠశాలకు అందజేస్తున్నామని ఆయన అన్నారు.

ప్రధానోపాధ్యాయులు పోలూరి సనత్‌కుమార్ మాట్లాడుతూ గతంలో కూడా పెనుగొండ ఉపేంద్రరావు సహకారంతో ఈ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థినికి ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు సైకిల్ ఇప్పించడం జరిగిందని ఆయన క్లబ్ బాధ్యులను సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కొణతాలపల్లి నగేష్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు బి.భాగ్యమ్మ, షేక్ హసీనా, ఎస్.ధనలక్ష్మి, సిఆర్‌పి ఏసుకృప, ఎస్ఎంసి చైర్మన్ కరుణాకర్‌రావు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నీరుగార్చిన బిఆర్ఎస్

...టిపిజెఏసి

దేవరకొండ,24నవంబర్,ప్రభాతవార్త: బూటకపు మాటలతో గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విధ్వంసానికి గురిచేసిందని టిపిజెఏసి కన్వీనర్ దర్శనం నరసింహ అన్నారు. శుక్రవారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గత 10సంవత్సరాల పాలనలో తెలంగాణను అప్పుల తెలంగాణగా చేశారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను



గాలికి వదిలేసి ప్రాజెక్టుల పేరుతో ఆస్తులు సంపాదించారని అన్నారు. ధరణి పేరుతో పేద రైతులకు అన్యాయం చేశారని, గత ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యోగ కల్పన తదితర హామిలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. తన గారడీ మాటలతో ప్రజలను మోసగించారని అన్నారు. తిరిగి ఓట్లకోసం అమలు కాని హామిలను ఇస్తూ ప్రజల ముందుకు వస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. డాక్టర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, కర్షక ప్రజా సంఘాలతో గత 5 సంవత్సరాల క్రితం ఏర్పడిందే తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటిఅని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.కెసిఆర్ కుటుంబ పాలనపై ఎలాంటి చర్యలు తీసుకోని బిజెపిని ఓడించాలని అన్నారు.

## విజిఎల్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

చండూరు,24నవంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని కోటయ్యగూడెం గ్రామంలో మునుగోడు నియోజకవర్గం గౌడ సంఘం నాయకులు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్‌కు సంబందించిన ఫంక్షన్ హాల్‌ను శుక్రవారం బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు.కార్యక్రమంలో బోయపల్లి హనుమంతు ,వడ్డేపల్లి యాదయ్య, వడ్డేపల్లి వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నలకు ఇచ్చిన మాట తప్పిన కెసిఆర్: అంతటి హరిప్రసాద్‌గౌడ్

మర్రిగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమంలో విశేష కృషి చేసిన గౌడన్నలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాటను తప్పి వారి మనోభావాలను దెబ్బతీశారని మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అంతటి హరిప్రసాద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న గౌడన్నల ఓటర్లను మరిచారని, ఇటీవల బిసి బంధు పథకంలో గౌడ కులస్తులను చేర్చకపోవడం కెసిఆర్ నియంతృత్వానికి నిదర్శనమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కెసిఆర్‌కు గౌడ కులస్తులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారన్నారు. గౌడన్నల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్, కెసిఆర్‌ను గద్దెదించాలన్నారు. రైతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ, టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజి, నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన అధికార ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు తగిన బుద్ధి చెపా ్పలన్నారు. ఏది ఏమైనా కెసిఆర్ నిరంకుశ పాలనను పూర్తిగా తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు.

## బిజెపి అభ్యర్థి చలమల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

మర్రిగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త

మునుగోడు బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన మర్రిగూడలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి చేసిన కృషిని వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు, నాయకులు తమ స్వప్రయోజనాల కోసమే ఎన్నికల సమయంలో తెలంగాణ వాదాన్ని వినిపిస్తున్నారని, ఎన్నికలవగానే తమ వ్యక్తిగత ప్రయోజనాలు, లాభాల కోసం పాకులాడుతారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఆశీర ్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, రాజేందర్‌నాయక్, పరశురాం, గ్యార యాదగిరి, గ్యార రామలింగం, వెంకటేష్, బోయపల్లి శ్రీరాములు, కోడిచెర్ల జంగయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

**-రానున్న రోజులే అతికీలకం**

**-పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్**



మహముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త

రానున్న ఐదు, ఆరు రోజులు ముఖ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మహ ముత్తారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయం అతిదగ్గరలో ఉందని రానున్న రోజులు తమకు అత్యంత కీలకమని, కావున ప్రతి ఒక్క కార్యకరతన అప్రమత్తంగా ఉండి, ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించుకునేందుకు అందరూ కృషి చేయాలని సోమ శాంతకుమార్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ దయ్యాల మీనా-బాపు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు బూతం మధూకర్, పిఏసిఎస్ డైరెక్టర్ కంపే రాజయ్య, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు పేరాల జగపతిరావు, సీనియర్ నాయకులు బొంపల్లి వెంగళరావు, వార్డు సభ్యుడు గద్రెపల్లి శ్రీనివాస్, గ్రామ కో-ఆప్షన్ సభ్యుడు పేరాల త్రిలోచన్ రావు, కంపే మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ పెండ్యాల సత్యనారాయణ, పెండ్యాల నర్స య్య, పెండ్యాల బాలకృష్ణ, తెల్ల నారాయణ, పురుషోత్తం రాజయ్య, కట్ల కిష్టయ్య, చిర్ర సారయ్య, కొర్రల్ల మల్లయ్య, కడిగిన దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**-కొయ్యూర్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**



మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూర్ కూడలిలో కాటారన సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో కొయ్యూర్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా పోలీసులు 24గంటలు ఎన్నికల విధుల్లో సిద్ధంగా ఉన్నారని సిఐ రంజిత్‌రావు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడడం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మహముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి, కొయ్యూర్ ఎస్ఐ కుమారస్వామి, బిఎస్ఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## గీతా కార్మికునికి తీవ్ర గాయాలు



మహముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త

మహముత్తారం మండల కేంద్రానికి చెందిన మార్క రాజలింగు ఉదయం తాటిచెట్టు ఎక్కడానికి ఇంటీ సమీపంలో ఉన్న తాటిచెట్టును ఎక్కగా ప్రమాదవశాత్తు మోకుజారీ పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమత్తం అసుపత్రికి తరలించారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## మూడు రోజులు సీసీఐ పత్తి కొనుగోళ్లు బంద్

చిట్యాల, నవంబర్ 24, ప్రభాతవార్త

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గల ఆంజనేయ ఆగ్రో మిల్లు వద్ద కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) పత్తి కొనుగోళ్ల మూడు రోజుల పాటు బంద్ చేస్తున్నట్లు సీసీఐ అధికారి కులకర్ణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కనక శేఖర్ శుక్రవారం తెలిపారు. శనివారం వర్ష సూచన ఉండడం వలన, ఆదివారం సెలవు, సోమవారం కార్తీక పౌర్ణమి సెలవులు ఉండడం వలన మూడు రోజులు సీసీఐ పత్తి కొనుగోళ్లను బంద్ చేయడం జరుగుతుందని, తిరిగి మంగళవారం కొనుగోళ్లు ఉంటాయని వారు తెలిపారు.

## సొంతగూటికీ చేరిన మేకల చంద్రయ్య, రాజు

**-కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం**



మహముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త

మహముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన మేకల చంద్రయ్య, మేకల రాజు రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్‌రెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు పార్టీలో చేరిన మేకల చంద్రయ్య, రాజులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**-మహముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి**

**-పెగడపల్లిలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్**



మహముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన సరే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మహముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. శుక్రవారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ జవానులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సత్తుపల్లి వార్త



## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర జయంతి ఉత్సవములు



తల్లాడ, నవంబర్ 24, ప్రభాతవార్త

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేందస్వామి వారి జయంతి మహోత్స వాలను మండల కేంద్రమైన తల్లాడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పోతులూరి చిత్రపటానికి హారతులిచ్చి, ఘనంగా పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ సునీత, కత్రోజు సునీత, కత్రోజు శ్రీరామమూర్తి, కత్రోజు బ్రహ్మం, బండారు బ్రహ్మం, బాజోజు శేషభూషణం తదితరులు పాల్గొన్నారు.



## టీబీ వ్యాధిపై అవగాహన



తల్లాడ, నవంబర్ 24, ప్రభాతవార్త

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముద్దునూరు, కుర్నవల్లి గ్రామాలలో డాక్టర్ రత్న మనోహర్ శుక్రవారం టీబీ వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి వారికందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిబి మోడల్ పర్సన్ కొత్తా పెద్ద పుల్లయ్య, టిబి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రధానకార్యదర్శిగా ఏనుగు నాగరాణి

మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా వల్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాణీని నియమిస్తూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకపు ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా నాగరాణి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామేపల్లిలో అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

కామేపల్లి, నవంబర్ 24, (ప్రభాతవార్త) : కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41 రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 10వ, రోజు కామేపల్లి పంచాయతీ సర్పంచ్ అజ్మీర అర్జున్, వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి నిత్యాన్నదానం లో శుక్రవారం పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం నిత్యాన్నదానం కొనసాగిస్తున్నట్లు అయ్యప్ప భక్తమండలి కమిటీ వారు



తెలియజేశారు. నిత్య అన్నదానానికి, అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి ప్రజలు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయం



చేయవలసిందిగా కమిటీ వారు గ్రామ ప్రజలను, అయ్యప్ప భక్తులు, మాల ధరించిన స్వాములు కమిటీ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నమాల వెంకటేశ్వర స్వామి, భాగం రామారావు స్వామి, కామా వెంకటేశ్వర్ల స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, దుంపటి ఉపేంద్ర స్వామి, కాశీబోయిన నవీన్ స్వామి, అమరబోయిన సతీష్ స్వామి, కొమ్మినబోయిన శివ, గుగ్గిల రవి స్వామి, గుగ్గిల నిఖిల్ స్వామి, భాగం నాగేంద్ర స్వామి, తంగిళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, కొమ్మినబోయిన శివ స్వామి, మహేందర్ స్వామి, అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**18వ సారి పడి పూర్తిచేసుకున్న జక్కంపూడి గురుస్వామికి ఘన సన్మానం**

పండితాపురం గ్రామానికి చెందిన జక్కంపూడి ఉపేందర్ గురుస్వామి అయ్యప్ప దీక్ష 18 వ సారి చేపట్టడంతో గ్రామంలోని అయ్యప్ప మాల దీక్ష స్వాములు శుక్రవారం ఘన సన్మానం చేశారు. గ్రామంలోని శివాలయంలో ఉపేందర్



గురు స్వామి ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్ గురుస్వామి కొబ్బరి చెట్టు తీసుకొని శబరికి బయలుదేరి వెళ్లారు. గ్రామంలోని దీక్షా స్వాములు స్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల మాధవరావు గురుస్వామి, బుడగ ఉపేందర్ గురుస్వామి, బెల్లం శ్రీకాంత్ గురు స్వామి, దుద్దుకూరు నవీన్ గురుస్వామి, మద్దు సతీష్ బాబు గురుస్వామి, దీక్షా స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



నేలకొండపల్లి, నవంబర్ 24 (ప్రభాతవార్త): దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని టిడిజేపిసి కన్వీనర్ పివి చలమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి నందు టిడిజేపిసి తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పివి చలమయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో దివ్యాంగులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని, చిరువ్యాపారాలు చేసుకునే దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలను ఇవ్వాలని, ట్రాలీ ఆటో యూనియన్ కొరకు ఆటో మొబైల్ షాపును కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ మేరకు సమావేశంలో తీర్మానాలు చేసారు. ఆతర్వాత సంఘం గౌరవాధ్యక్షుడుగా జి.వెంకటేశ్వర్లు, అధ్యక్షుడుగా పివి చలమయ్య, ఉపాధ్యక్షుడుగా రామకృష్ణ, కార్యదర్శిగా చిర్రా భిక్షం, కోశాధికారిగా ఎస్‌కే.సైదులు, సహాయ కార్యదర్శిగా లక్ష్మితో పాటు మరొక అయిదుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ఎన్నికల నిర్వాహణపై అధికారులకు శిక్షణ



నర్సంపేట, నవంబర్ 24, (ప్రభాతవార్త): సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా వరంగల్ ఎల్‌బీ కాలేజీలో నిర్వహించిన పోలింగ్ అధికారులకు ట్రైనింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో నర్సంపేట ఆర్వో కే.కృష్ణవేణి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ట్రైనింగ్ నిర్వాహణను పరిశీలించారు. ఈ ట్రైనింగ్ సెంటర్‌లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల పోలింగ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్‌లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి మాస్టర్స్ ట్రైనర్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 697కు గాను 688 పోలింగ్ అధికారులు ఈ శిక్షణకు హాజరయ్యారు. అందులో 282 మంది పోలింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం తహసీల్దార్, ట్రైనింగ్ నోడల్ అధికారి కిరణ్‌కుమార్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి రవిచంద్ర పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు ఐక్యం కావాలి



దుగ్గొండి, నవంబర్ 24, (ప్రభాతవార్త): ముదిరాజ్‌లు చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని నాచినపల్లి, చాపలబండ గ్రామంలో ముదిరాజ్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు, ద్విచక్ర వాహనాలు, టాటాఏసీలు అందజేయడం జరిగిందన్నారు. నర్సంపేట బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. మండల అధ్యక్షుడు పల్లె రమేష్, మత్స్యశాఖ అధ్యక్షులు ఒరుగంటి కుమారస్వామి, బండారి కొమురయ్య, ఒరుగంటి అశోక్, ఒరుగంటి తిరుపతి, రాసమల్ల ప్రకాష్, బోల్ల సాంబయ్య, బండారి రాము, రవి, ఉపేందర్, బండారి సాంబయ్య, ముత్యాల స్వామి, రాజు, రాజబాబు,గణేష్, బుచ్చయ్య, నరేష్, సురేష్ సతీష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి



**-జిల్లా సంక్షేమ అధికారిణి సిహెచ్ వరలక్ష్మి**

మరిపెడ,నవంబర్24,(ప్రభాతవార్త): అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమయపాలన పాటించాలని మహబూబాబాద్ జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల, స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారిణి సి.హెచ్ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని బ్యాంకు కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ పిల్ల హాజరుపట్టిక, టీచర్, ఆయా అటెండెన్స్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, ఫుడ్ నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి సెంటర్‌లోనే భోజనం చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ తనిఖీలో మరిపెడ ప్రాజెక్టు అధికారిణి కె.శిరీష, మరిపెడ సెక్టార్ సూపర్ వైజర్ వి.రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కె.శ్రీమతి, హెల్పర్ మాధవి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అనాథగా మిగిలాను.. ఆదుకోవాలంటూ వేడుకోలు

చెన్నారావుపేట, నవంబర్ 24, (ప్రభాతవార్త): నా అనే వారు ఎవరు లేరని ఆపై ఆర్థిక ఇబ్బందులు కనీస నీడ నిల్వలేక అనాథగా మిగిలానని ఒబాధితురాలు ఆదుకోవాలని వేడుకుంటున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన అనుమాండ్ల శోభ వీరస్వామి దంపతులకు సొంత ఇల్లు లేక గ్రామంలో కిరాయికి ఉండేవార మన్నారు. ఇదే క్రమంలో తన భర్తకు లెప్రసి వ్యాధి సోకడంతో కిరాయి ఉండనివ్వక వెల్లకిండే గడి పామన్నారు. ఇదే విషయంపై పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన జిల్లా అధికారులు



గ్రామానికి చేరుకున్నా రన్నారు. వెంటనే వారిని వరంగల్‌లోని సహృదయ అనాథ ఆశ్రమంలో చేర్పించారన్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం విషమించి భర్త వీరస్వామి మృతి చెందాడన్నారు. దీంతో ఆశ్రమం లో ఉండలేక ఊరిపై మమకారంతో ఉప్పరపల్లికి వచ్చింద న్నారు. ప్రస్తుతం పలు వురి ఇండ్లల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుందన్నారు.

**ఆదుకోవాలంటూ వేడుకలు...**

కాగా అభాగ్యురాలు శోభ తనను ఆదుకోవాలంటూ వేడుకుంటుంది. నా అనే వారు ఎవరు లేక బంధువులు చేరదీయక నాకు ఊరే సర్వస్వం అంటుంది. కనీసం ప్రభుత్వం నుండి ఇల్లుకాని ఆసరా పెన్షన్ కాని, రేషన్ కార్డు సౌకర్యం ఇంత వరకు లేదంటున్నారు. కాగా గ్రామస్తులు కానీ, దాతలు కాని ప్రభుత్వం స్పందించి తనకు అండగా నిలువాలంటుంది. చనిపోయేంత వరకు తన గ్రామంలో ఉంటానని ఇందుకు గ్రామస్తులు తనకు సహకరించాలని వేడుకుంటుంది.

## నేతకానిపల్లిలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

మహముత్తారం, నవంబర్ 24, (ప్రభాతవార్త): మండలంలోని పోలంపల్లి నేతకాని పల్లిలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా బొట్టు అప్పజెప్పుతూ శ్రీధర్‌బాబుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం, ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ ఎంపిపి కిషన్ నాయక్, తాటి లచ్చయ్య, జంగా లచ్చయ్య, గుంపుల రామయ్య, ఇంతియాజ్ బేగ్, కొండగోర్ల బాపు, తాటి పోచయ్య, రజాకర్, వార్డు సభ్యురాలు రాంనేని సత్యమ్మ-మల్లయ్య, రాంనేని కృష్ణంరాజ్, పోలం సదానందం, ఎండి బాపుజానీ, పాడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

### -మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రమూర్తి శుక్రవారం క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో దేవస్థాన అర్చకస్వాములు ఉదయాన్నే దేవాలయ తలుపులు తెరిచి పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి మూలవరులకు జగన్మోహినిగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు మాట్లాడుతూ .. సాగర మథనం నుండి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ఆవిర్భావం చెందిన రోజే ఈ క్షీరాబ్ధి ద్వాదశి అని అంటారని అన్నారు. అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలనే సంకల్పంతో ప్రతి యేటా కార్తీక మాసంలో తొమ్మిది రోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలను నిర్వహించారు.

-మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా



మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వాములు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ



కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమీషన్ ఛైర్ పర్సన్ మందట సీతారామమూర్తి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అదేవిధంగా భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ దర్శించుకున్నాడు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు





నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణలడ్డూను అందజేశారు.



## ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 24 – ప్రభాతవార్త: ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు., శుక్రవారం స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నియోజకవర్గ ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను ఆమె తనిఖీ చేశారు. కమీషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు కేటాయింపు జరిగిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో 253 పోలింగ్ కేంద్రాలున్నాయని, 125 శాతంతో 632 బ్యాలెట్, 316 కంట్రోల్ యూనిట్లు, 140 శాతంతో 354 వీవీప్యాట్‌లు కేటాయించినట్లు చెప్పారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత సీల్స్ వేయడంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శిరీష, తహసీల్దార్లు పుల్లయ్య, నాగరాజు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్

### - తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన పాలన
### - సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క



కొత్తగూడెం, నవంబర్ 24 – ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ సోనియా గాంధీ నాయకత్వంలో రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కేసీఆర్‌ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పులు పాలు చేశారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. నీళ్లు, నిధులు,నియామకాలు కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే అవి దక్కకపోగా ఆత్మగౌరవాన్ని సైతం దెబ్బతీశారన్నారు. కొత్తగూడెంలో శుక్రవారం కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం కొట్లాడిన నాయకుడని, ప్రజలు నమ్మితే ఆ ప్రజలను మోసం చేశారని, ఉద్యోగాలు లేక యువకులు రోడ్లపై ఇబ్బందులు పడుతున్నారన్నారు. సింగరేణి ఒకప్పుడు ఉద్యోగాల గనిగా ఉండేదని, లక్ష మందికి పైబడి ఉన్న సింగరేణి ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు కేవలం 40 వేలకే చేరుకుందంటే కేసీఆర్ పాలన ఏ విధంగా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. స్థానికులకు ఉదోనయగాలు దక్కకుండఅ కార్పోరేట్ సంస్థలకు అప్పగించారని, ఓపెన్‌కాస్టులను బొందలు గడ్డ ఉన్న కేసీఆర్ ఇప్పుడు అవే బొందలగడ్డలకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రం అప్పులపాలైందని, సంపద సృష్టించబడలేదని, ఇటువంటి సమయంలో ఈ నెల 30తర్వాత తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడబోతోందని అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను మూడు నెల్లల్లో అమలు చేసి తీరుతామని, ప్రతీ మహిళా ఖాతాలో నెలకు రూ.2500 జమ చేసానతమని, రాష్ట్రంలో మొత్తం మహిలలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా ఇస్తామని భట్టి తెలిపారు. సీపీఐ నేత నారాయణ, అభ్యర్థి కూనంనేని మాట్లాడుతూ.. ఒక్క ఓటుతో మూడు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఒకే ఒక్క ఓటుతో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను పొందలో పెట్టాలని, కొత్తగూడెం స్వతంత్ర అభ్యర్థిని సైతం ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ నేత డి.రాజా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఛత్తీస్‌గఢ్ మంత్రి లక్మా, సీపీఐ నాయకులు నారాయణ, అజీజ్‌పాషా, రామకృష్ణ, భాగం హేమంతరావు, కాంగ్రెస్ నుంచి నాగా సీతారాములు, తూము చౌదరి సీపీఎం, టీజేఎస్, ప్రజాపంథా నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



### జనసంద్రంగా మారిన కాంగ్రెస్ రోడ్‌షో

శుక్రవారం కొత్తగూడెం ప్రధాన సెంటర్ జనసంద్రంగా మారింది. కూనంనేని విజయాన్ని కాంక్షిస్తూ రైల్వే స్టేషన్ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాంగ్రెస్, సీపీఐ మిత్రపక్షాల జెండాలతో ప్రత్యర్థుల గుండెల్లో దఢ పుట్టేలా జనం నిండిపోయారు. ఎటు చూసినా కంకికొడవలి జెండాలతో ప్రజలు కనిపించారు.

## అమాయక ప్రజలపై, ఆదివాసీలపై మావోయిస్టు పార్టీ భౌతిక, మానసిక దాడులు చేయొద్దు

### - పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో చిరు వ్యాపారులను లూటీ చేస్తున్న మావోయిస్టులు
### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

కొత్తగూడెం క్రైం, నవంబర్ 24 – ప్రభాతవార్త: తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు నిషేధిత సీపీఐ మావోయిస్టు దుశ్చర్యల వల్ల ఆడవుల్లో పశువులను మేపడానికి, వంట చెరుకు, ఇతర అవసరాల కోసం



ఆదివాసీ గ్రామాల సమీపాన ఉండే అడవుల్లోకి వెళ్లడానికి భయపడుతూ మానసిక వేదనను అనుభవిస్తున్నారని, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భద్రత బలగాలను లక్ష్యంగా చేసుకొని సీపీఐ మావోయిస్టు పార్టీ గత కొంతకాలంగా ఆదివాసీ గ్రామాల సమీప అడవుల్లో ప్రెషర్ బాంబులను, బూబిట్రాప్స్‌ను అమరుస్తూ ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ నెల 21వ తేదీన చర్ల మండలం సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం పామేడ్ పీఎస్ పరిధిలో చింతవాగు దగ్గర ప్రెషర్ బాంబు పేలి ధర్మారం (సీజీ) గ్రామానికి చెందిన ఒక ఆదివాసీ తీవ్రంగా గాయపడటం జరిగిందని, అతని కాళ్లు పూర్తిగా ధ్వంసమై ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడం జరిగిందని అన్నారు. ఇటీవల చర్ల మండలం పూసుగుప్ప సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ మైన్‌లను తొక్కడం వల్ల పూసుగుప్ప గ్రామానికి చెందిన ఒక ఆదివాసీ రైతు ఆవు చనిపోగా, కొన్ని అడవి జంతువులు మరణించాయని, మావోయిస్టుల దుశ్చర్యల వల్ల విసుగు చెందిన చర్ల మండల ఆదివాసీలు మావోయిస్టు పార్టీ అమాయకత్వాన్ని ప్రశ్నించగా ఆదివాసీలను అడవులు తిరగడం మానేయండి లేదా ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేసి మైదాన ప్రాంతాలకు వెళ్లిపోండి అని బెదిరింపులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని అన్నారు.